

తెలుగు

# సరళ భారతి

## ఏడవ తరగతి



# ముఖచిత్ర కథనం

మీరు మహారాష్ట్రలో తెలుగు భాషను అభ్యసిస్తున్నారు. కాబట్టి మీ కోసం మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సాంస్కృతిక మేళవింపుగా ఈ పుస్తకం యొక్క ముఖచిత్ర, మలిచిత్రాలు రూపొందించబడ్డాయి.

ముఖచిత్రంలో మహారాష్ట్ర దక్షిణ ముంబయి ఆరేబియా సముద్ర తీరంలోని గేట్‌వే ఆఫ్ ఇండియా చిత్రించబడింది. ఇది బెసాల్ట్ (అగ్ని) రాయి, కాంక్రీట్లతో కట్టిన 26 మీటర్ల ఎత్తుగల కమానుదర్వాజ. ఇది ఒక ప్రముఖ పర్యాటక స్థలం మరియు స్థానికులు సాయంత్ర వ్యాహ్యాళికై చేరేచోటు. ఇచ్చటి నుండి ఎలిఫెంటా గుహలు, అలీబాగ్, మాండ్వాలకు పడవ ప్రయాణాలు ఎంతో ఆహ్లాదకరం.


మలిచిత్రం (అట్టవెనుక చిత్రం)లో ఆంధ్రప్రదేశ్ గుంటూరు జిల్లాలోని ఉండవల్లి గుహలు చిత్రించబడ్డాయి. ఇవి ఒక పర్వత సముదాయంలో చెక్కబడిన గుహాలయాలు. అంటే పర్వతం లోపలికి తొలుచుకుంటూ వెళుతూ మధ్యలో స్తంభాలు వాటిపై లతలు, గుహలోపల గోడలపై దేవతాప్రతిమలు చెక్కబడ్డాయి. ఇవి క్రీ.శ. 4, 5 శతాబ్దాలకు చెందినవని చరిత్రకారులు భావిస్తున్నారు. ఇక్కడ నాలుగు అంతస్థులలో ఆలయాలు నిర్మించాలి. ఈ గుహాలయంలో ఒకే రాతితో చెక్కబడిన దాదాపు 20 అడుగుల అనంత పద్మనాభస్వామి ప్రతిమ కలదు. దీనిని దర్శిస్తే ఆనాటి శిల్పుల ఘనత తెలుస్తుంది. వీటి చుట్టూ పచ్చని పంటపొలాలు కనువిందు చేస్తాయి.

అలాగే దాని ప్రక్క ఆంధ్రప్రదేశ్ అనంతపురం జిల్లాలోని చారిత్రక పట్టణమైన లేపాక్షిలోని నంది చిత్రించబడింది. ఇది ఏకశిలానిర్మితం. జీవం పుట్టిపడేలా ఠీవిగా కూర్చున్న భంగిమలో చెక్కబడిన 4.5 మీటర్ల ఎత్తుగల నంది. ''లేపాక్షి బసవయ్య లేచిరావయ్య'' అనువిధంగా ప్రసిద్ధి గాంచినది. ఇచ్చట వీరభద్రస్వామి గుడిలోని వ్రేలాడే స్తంభం మొదలైనవి ఆనాటి శిల్పుల ప్రావీణ్యాన్ని ఈనాటికీ చాటి చెబుతున్న అద్భుత సృష్టి అనకతప్పదు.

వీటి తరువాత మలిచిత్రంలో చిత్రించిన చార్మినార్ దాదాపు 400 సంవత్సరాల చరిత్ర కలిగి ప్రపంచంలో అద్భుత కట్టడంగా ఖ్యాతి గాంచినది. ఇందులో నాలుగు మీనార్లు ప్రస్ఫుటంగా కనిపిస్తాయి గనుక చార్మినార్ అంటారని తెలుసు. కానీ తరచి చూస్తే దీనిలోని అన్ని కొలతలు, లెక్కింపులు నాలుగుతో భాగించేలా ఉంటాయి. దీనిని మహమ్మద్ ఖులీ ఖుతుబ్‌షా 1591వ సంవత్సరాన ప్లేగు వాధి నివారణకు గుర్తింపుగా కట్టించాడు. వీటిని గురించిన అధిక వివరాలు అంతర్జాలంలో చదవగలరు.

ఇవి **వాటర్ కలర్ లాండ్ స్కేప్** శైలిలో చిత్రింపబడ్డ. **స్పాట్ పెయింటింగ్స్.** అంటే ఆయా కట్టడాలు, వస్తువులు మొదలగువాటికి ఎదురుగా కూర్చుని అప్పటికప్పుడు చిత్రించినవి. మీరు కూడా విహారయాత్ర లేదా పర్యటనలకు వెళ్ళినపుడు ప్రత్యక్షంగా చూసిన వాటిని చిత్రించండి. ఇది ఒక చక్కని వ్యాసంగం (అభిరుచి).

ప్రభుత్వ తీర్మానం క్రమ సంఖ్య: అభ్యాస్-2116/(ప్ర.క్ర.43/16) ఎస్‌డి-4 తేదీ 25.4.2016 అనుసారం స్థాపించబడిన సమన్వయ సమితి యొక్క తేదీ 3.3.2017 రోజున జరిగిన సభలో ఈ పాఠ్యపుస్తకమును నిర్దేశించుటకుగాను అనుమతి ఇవ్వబడినది.



# తెలుగు
# సరళ భారతి
## ఏడవ తరగతి

2017

మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె - 411 004.

పక్కన ఇవ్వబడిన క్యూఆర్ కోడ్‌ను, మరియు ఈ పుస్తకంలో ఇతర చోట్ల ఇచ్చిన క్యూఆర్ కోడ్‌ను స్మార్ట్‌ఫోన్‌తో స్కాన్ చేయవచ్చు. తద్వారా ఈ పాఠ్యపుస్తక అధ్యయన అధ్యాపనకై అవసరమైన లింక్/లింక్స్ (URL) లభిస్తాయి.

ప్రథమ ప్రచురణ : 2017

**తెలుగు భాషా సమితి :**
**శ్రీమతి భమిడిపాటి శారద**– అధ్యక్షులు
**శ్రీమతి టి. సుశీల**– సభ్యులు
**శ్రీమతి ఎమ్. విద్యా బెనర్జీ**– సభ్యులు
**శ్రీమతి కె. అనూరాధ**– సభ్యులు
**శ్రీ భూమనపల్లి విజయభాస్కర్‌రెడ్డి**– సభ్యులు
**డా॥ శ్రీమతి తులసీభారత్,** సభ్య కార్యదర్శి

**తెలుగు భాషా అధ్యయన మండలి:**
**శ్రీమతి వి. రాజేశ్వరి,**
**శ్రీ కె.వై. కొండన్న**

**ప్రధాన సంయోజకులు:**
**డా॥ శ్రీమతి తులసీభారత్,**
విశేషాధికారిణి– తెలుగు,
మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు
పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె.

**ప్రకాశకులు :**
**శ్రీ వివేక్ ఉత్తం గోసావి**– నియంత్రకులు
మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు
పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, ప్రభాదేవి,
ముంబయి–25.

**నిర్మితి :**
**శ్రీ సచ్చితానంద అఫ్లే**– ముఖ్య నిర్మితి అధికారి
**శ్రీ సందీప్ ఆజ్‌గావ్‌కర్**– నిర్మితి అధికారి

**ముఖచిత్రం:**
**శ్రీ గండూరి శ్రీనివాస్**

**చిత్రములు :**
**శ్రీ కిషోర్ గిరిధారి, శ్రీ రాజేంద్ర గిరిధారి**

**అక్షరకూర్పు :**
**క్వింటెక్స్,** ముంబయి

**కాగితము :**
70 జి.యస్.ఎమ్ క్రీమ్‌వోవ్

**ముద్రణాదేశము :** N/PB/2017-18/QTY. 1000

**ముద్రణ :** M/s Ganesh Printers, Kolhapur

© మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె–411004

ఈ పుస్తకమునకు సంబంధించిన సర్వహక్కులు మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థవి. మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ సంచాలకుల లిఖితపూర్వక అనుమతి లేనిదే ఈ పుస్తకమునందలి ఏ భాగమును ఉటంకించుట లేదా పునర్ముద్రించుట చేయరాదు.

## ప్రస్తావన

ప్రియమైన విద్యార్థి మిత్రులారా,

మీరు మహారాష్ట్రలో ఇంగ్లీషు మాధ్యమంలో చదువుతున్నప్పటికి మాతృభాష మీది మమకారంతో ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని అందిపుచ్చుకొని ఐదవ తరగతి నుండి (50 మార్కుల) హిందీతోపాటు (50 మార్కుల) తెలుగు భాషను అభ్యసిస్తున్నారు. ఈ సంవత్సరం మీ అందరికీ ఏడవ తరగతి నూతన సరళభారతి పాఠ్యపుస్తకం స్వాగతం పలుకుతున్నది. ఈ పుస్తకాన్ని మీకు అందించుచున్నందులకు మిక్కిలి ఆనందంగా ఉన్నది.

గేయాలు పాడటం, కథలు చదివి కల్పనా జగత్తులో విహరించడం, హాస్యకథలు, చమక్కులు చదివి ఒకరితో ఒకరు చెప్పుకొని కడుపారా నవ్వుకోవడం మీకిష్టం. ఇక పదవినోదాలు పూరించడం అంటే చెప్పనక్కరలేదు. ఎగిరి గంతేసి మరీ పూరిస్తారు కదూ. అందుకే వాటన్నింటినీ ఈ పుస్తకంలో పొందుపరచడం జరిగింది. నీతిపద్యాలు నేర్చుకుంటే జీవితంలో ఆయా సందర్భాలలో అవి తప్పక జ్ఞప్తికి వస్తాయి. కర్తవ్యాన్ని బోధిస్తాయి. మార్గం చూపుతాయి.

అలాగే........

- మన సంస్కృతి సంప్రదాయాలను తెలుసుకొని ఆచరించడం.
- ఎన్నో భాషాసంస్కృతులకు నిలయమైన మన దేశపు ఆచార వ్యవహారాలన్నింటిని ఆదరించి అభిమానించడం.
- సత్యమార్గాన్ని అవలంభించడం వంటి మూల్యాలను అవగతం చేసుకోవడం.
- మనం చక్కగా జీవిస్తూ ఇతరులు కూడా సౌఖ్యంగా జీవించడానికి తోడ్పడే జీవన కౌశల్యాలను అభివృద్ధి పరచుకోవడం మొదలగు వాటినన్నింటిని కథలు, గేయాల రూపంలో చెబితే మీకు నచ్చుతాయి, మనస్సుకు హత్తుకుంటాయని ఆవిధంగా కూర్చడం జరిగింది వీటన్నింటిని చక్కగా అవగాహన చేసుకొని పాటించండి.

అలాగే మీరు తెలుగు భాషలో చక్కగా సంభాషించడం, మీ మనోభావాలను ఆత్మవిశ్వాసంతో వెల్లడించడం, ఉత్తర ప్రత్యుత్తరాలు జరపడం వంటి దైనందిన జీవనంలో ఆవశ్యకమైనవి నేర్చుకోవడానికి అనువైన అంశాలు కూడా చేర్చబడినాయి. వాటన్నింటిని చక్కగా అభ్యసించాలని ఆశించడమైనది. ఇతరులు చేసి చూపడంకన్నా మీరే స్వయంగా చేయటం అంటే మీకు ఉత్సాహమెక్కువ! అవునా! అందుకే వీలైనన్ని కృత్యాలు ఇవ్వడం జరిగింది. వాటిలో పాల్గొనండి. మీరు మీ ఉపాధ్యాయులు కలిసి మరిన్ని కృత్యాలను రూపొందించుకొనవచ్చును.

కంప్యూటర్లు, స్మార్ట్‌ఫోన్లు వాడటంలో నేర్పరులు కదా! మీరు. కాని ఇలాంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని సదుపయోగం చేసుకోవాలి సుమా! అందుకే అచ్చటచ్చట మీ అధ్యయనానికి సహకరించే అంతర్జాలం.(ఇంటర్నెట్) సహాయంతో చేయవలసిన కృత్యాలు కూడా ఇవ్వబడ్డాయి.

పదండి! ఈ పాఠ్యపుస్తకాధ్యయనం ప్రారంభించండి. మీ భవిష్యద్విద్యకు శుభాభినందనలు.

(డా॥ సునిల్ మగర్)
సంచాలకులు
మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి
మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె–4

స్థలం : పుణె
తేది : 28 మార్చి 2017

# భారత సంవిధానము

## ప్రస్తావన

**భారతదేశ ప్రజలమగు మేము**, భారతదేశమును **సార్వభౌమ్య సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణరాజ్యముగ** నెలకొల్పుటకు మరియు అందలి పౌరులెల్లరకు సామాజిక, ఆర్థిక, రాజకీయ **న్యాయమును**, భావము, భావప్రకటన, విశ్వాసము, ధర్మము, ఆరాధన -- వీటి **స్వాతంత్ర్యమును**, అంతస్తులోను, అవకాశములోను **సమానత్వమును** చేకూర్చుటకు; మరియు వారందరిలో వ్యక్తి గౌరవమును, జాత్యైక్యతను, అఖండతను తప్పక ఒనగూర్చు **సౌభ్రాత్రమును**, పెంపొందించుటకు; సత్యనిష్ఠా పూర్వకముగ తీర్మానించుకొని, ఈ 1949వ సంవత్సరము నవంబరు ఇరువది యారవ దినమున **మా సంవిధాన సభయందు ఇందుమూలముగ, ఈ సంవిధానమును అంగీకరించి, అధిశాసనము చేసి మాకు మేము ఇచ్చుకొన్నవారమైతిమి.**

## జాతీయ గీతము

జనగణమన – అధినాయక జయ హే
భారత – భాగ్యవిధాతా
పంజాబ, సింధు, గుజరాత, మరాఠా,
ద్రావిడ, ఉత్కల, బంగ,
వింధ్య, హిమాచల, యమునా, గంగా,
ఉచ్ఛల జలధితరంగ,
తవ శుభ నామే జాగే, తవ శుభ ఆశిస మాగే,
గాహే తవ జయగాథా,
జనగణ మంగలదాయక జయ హే,
భారత – భాగ్యవిధాతా
జయ హే, జయ హే, జయ హే,
జయ జయ జయ, జయ హే

## ప్రతిజ్ఞ

భారతదేశం నా మాతృభూమి. భారతీయులందరు నా సహోదరులు.

నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం. దీనికి అర్హత పొందడానికి సర్వదా నేను కృషిచేస్తాను.

నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్ని గౌరవిస్తాను. ప్రతివారితోను మర్యాదగా నడుచుకొంటాను.

నా దేశంపట్ల, నా ప్రజలపట్ల సేవానిరతితో ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం.

# భాషాధ్యయన సామర్థ్యాలు

**7 వ తరగతి (సంయుక్త భాష)**

| క్షేత్రం | సామర్థ్యాలు |
|---|---|
| శ్రవణం | • వివిధ ప్రసార మాధ్యమాలలో వార్తలు, చర్చలు, ముఖాముఖి మొదలగునవి అవగాహనతో వింటారు.<br>• సార్వజనిక స్థలాల్లో (రైల్వే స్టేషన్, బస్టాండు) ప్రకటించే సూచనలను అవగాహనతో వింటారు.<br>• ఇల్లు పరిసరాలలోని సంభాషణలను అవగాహనతో వింటారు.<br>• హాస్యం (జోకులు), పాటలు, కవితలు విని ఆనందించగలుగుతారు.<br>• చరవాణి, దూరదర్శన్, అంతర్జాలంలో సమూహగీతాలు, కథలు, వివిధ మనోరంజన కార్యక్రమాలను అవగాహనతో వింటారు, రసాస్వాదన గావిస్తారు. |
| భాషణం/ సంభాషణం | • నచ్చిన కథ, హాస్య చమక్కులు (జోకులు), గేయాలు, మొదలగు వాటిని అభినయంతో ప్రదర్శిస్తారు.<br>• భాషాక్రీడలలో (మౌఖికం) పాల్గొంటారు. జవాబులు చెబుతారు.<br>ఉదా: పదాల అంత్యాక్షరి, సందేశ ప్రసరణ మొ॥.<br>• ఇల్లు, పాఠశాల, సమాజం, పరిసరాలలో జరిగే వివిధ కార్యక్రమాలలో పాల్గొంటారు.<br>• తగిన మరియు స్పష్టమైన పదాలను ఉపయోగిస్తూ స్పష్టంగా, ఆత్మవిశ్వాసంతో సంభాషించగలుగుతారు.<br>• తమ అభిప్రాయాలను, ఆలోచనలను, స్పష్టంగా, క్రమవారిగా, అంశాలవారిగా చెప్పగలుగుతారు. |
| పఠనం | • గేయాలు, కవితలు, సమూహగీతాలు తగిన ఆరోహణ, అవరోహణలతో శ్రావ్యంగా చదువగలుగుతారు.<br>• కేటాయించిన సమయంలోపల తగిన వేగంతో, అవగాహనతో మౌనపఠనం చేస్తారు.<br>• విరామచిహ్నాల నియమాలు పాటిస్తూ అర్థవంతంగా ప్రకాశపఠనం చేయగులుగుతారు.<br>• ఇచ్చిన పరిచ్ఛేదాన్ని అవగాహనతో చదివి తగిన శీర్షికను సూచిస్తారు.<br>• సార్వజనిక స్థలాల్లోని సూచనాఫలకాలను చదివి అర్థం చేసుకుంటారు.<br>• పాఠ్యపుస్తకంతోబాటు ఇతర సాహిత్యాన్ని కూడా చదివి ఆనందించగలుగుతారు.<br>• భాషాభివృద్ధి కొరకు అదనపు సాహిత్యాన్ని ఇష్టంగా చదువుతారు. |

| | |
|---|---|
| **లేఖనం** | • లేఖన నియమాల అనుసారం కేటాయించిన సమయం లోపల తగిన వేగంతో అనులేఖనం, ఉక్తలేఖనం చేస్తారు.<br>• వినిన, చదివిన విషయాల సారాంశం గ్రహించి వాటిలోని ముఖ్యాంశాలను సొంతపదాలలో వ్రాస్తారు.<br>• ఇచ్చిన విషయాన్ని గురించి అంశాలవారిగా లేఖనం చేస్తారు.<br>• సామెతలు, జాతీయాలు, పదబంధాలు లేఖనంలో తగిన చోట్లలో/సందర్భానుసారంగా ఉపయోగిస్తారు.<br>• చిత్రాలు, సంఘటనలను గురించి వర్ణనాత్మకంగా వ్రాయగలుగుతారు.<br>• ఇచ్చిన విషయం గురించి ప్రశ్నలను తయారు చేసి రాస్తారు. |
| **భాషావగాహన** | • గత తరగతిలోని వ్యాకరణం పునర్విమర్శ.<br>• గడినుడి, భాషా క్రీడల ద్వారా పదజాలాన్ని పెంపొందించుకుంటారు.<br>• భాషా సౌందర్యాన్ని గ్రహించి మాతృభాషాభిమానం పెంపొందించుకుంటారు.<br>• ఇతర భాషలను అవగాహన చేసుకొని అనువాదం చేస్తారు. ఆయాభాషల సౌందర్యాన్ని గ్రహించి అభిమానిస్తా.<br>• అవ్యయాలను గురించి అర్థం చేసుకుంటారు, గుర్తిస్తారు, ఉపయోగిస్తారు.<br>• విభక్తి-ప్రత్యయాలను అర్థం చేసుకుంటారు, గుర్తిస్తారు.<br>• వ్యతిరేక పదాలను వ్రాస్తారు.<br>• వాక్యాంగాలను గుర్తించి రాస్తారు.<br>• వాక్యాల రకాలను తెలుసుకుంటారు, అర్థం చేసుకుంటారు, గుర్తిస్తారు, ఉపయోగిస్తారు.<br>• విరామచిహ్నాలను నియమానుసారం ఉపయోగిస్తారు. |
| **అధ్యయన నైపుణ్యాలు** | • సామెతలు, జాతీయాలను నిత్యజీవితంలో ఉపయోగిస్తారు.<br>• అదనపు సమాచారం కోసం సంగణకంలో వివిధ సంకేతస్థలాల్లో వెదుకుతారు.<br>• అంతర్జాలంలోని నిఘంటువులను ఉపయోగిస్తారు.<br>• పాఠాలను, అదనపు సాహిత్యాన్ని ఆనందంగా చదివి, భాషను పెంపొందించుకుంటారు.<br>• పరిసరాలలోని సాంఘిక సమస్యల విషయంలో జాగృతికలిగి తమ అభిప్రాయాలను తగిన రీతిలో/భాషలో వ్యక్తపరచగలుగుతారు.<br>• మాతృభాషతోబాటు అన్యభాషలనభిమానిస్తారు.<br>• జీవన కౌశల్యాలు, మూల్యాలను గ్రహిస్తారు. నిత్యజీవితంలో ఉపయోగించుకుంటారు. |

## ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు.....

1. ఈ పాఠ్యపుస్తకము విద్యార్థులే స్వీయ జ్ఞాన నిర్మాతలు అను జ్ఞాన నిర్మితి సిద్ధాంతము ననుసరించి, కృతి ప్రాధాన్యంగా రూపొందించబడినది. కనుక దీని అధ్యాపనముగూడ ఆ రీతిలోనే చేయవలసినది.

2. ఇంగ్లీషు మాధ్యమంలో చదువుతూ 5వ తరగతి నుండి మాత్రమే తెలుగును అభ్యసిస్తున్న కారణంగా వారికి తగిన స్థాయిననుసరించి పాఠాల అభ్యాసాలు ఎంపిక చేయబడినవి. కావున అధ్యాపన ప్రక్రియ కూడా ఈ విధంగా స్థానిక పరిస్థితులకనుగుణంగా మార్పులు చేసుకోవలెను.

3. ఏ పనైనా చక్కగా నెరవేరాలంటే ఆ పనిని గురించిన అవగాహన, ఉత్సాహం పెంపొందాలి. ఆ దృష్టితోనే పాఠాలను వైవిధ్యంతో కూడిన 'నేపథ్యా'లతో ప్రారంభించడం జరిగింది.

4. పాఠాల స్వభావాన్నిబట్టి బోధనావ్యూహాలు ఎంపిక చేసుకోవాలి. విద్యార్థులకు ప్రశ్నించే అవకాశం కల్పించాలి. అధ్యయన అధ్యాపన ప్రక్రియలో విద్యార్థులందరూ భాగసామ్యం తీసుకొనేలా పాఠాలు బోధించేటప్పుడు కథలో కొంత భాగాన్ని చెప్పి మిగతా అంశం విద్యార్థులచేత చదివించాలి. కొన్ని ప్రశ్నల విషయంలో ఒకే ప్రశ్నకు అనేక రకాల సమాధానాలు కూడా అంగీకరించాలి.

5. పాఠ్యాంశ అధ్యాపన సమయంలో సందర్భానుసారంగా నైతిక, మానవీయ విలువలు, కళలు, సంస్కృతి, సమానత్వం, శాస్త్రీయ దృక్పథం, పర్యావరణ పరిరక్షణ, ప్రత్యేకావసరాలు గల పిల్లలపట్ల సహానుభూతి మొదలగు అంశాలు చర్చించాలి. పిల్లలకు తెలియ చెప్పాలి. వారిలో పరివర్తన కోసం ప్రయత్నించాలి. ఆచరించేలా చూడాలి.

6. పాఠాలపైన, పద్యాలపైన విద్యార్థులు తమ సొంత అభిప్రాయాలు ప్రకటించే అవకాశం కల్పించాలి. వారి భావాలను ఖండించడం, విభేదించడం చేయరాదు. విద్యార్థులు విషయాన్ని బహుకోణాల్లో ఆలోచించి విశ్లేషించేలా అవకాశం కల్పించాలి. ఆ విధంగా సమస్యలను వారే పరిష్కరించుకొని, ఒత్తిడికి లోనుగాకుండునట్లు తర్ఫీదు నివ్వాలి.

7. నిత్యజీవితంలో ఇంగ్లీషు, మరాఠీ, హిందీ, తెలుగు భాషలలో సూచనలు, ప్రకటనలు వంటి అతిముఖ్యమైన విషయాలను అర్థం చేసుకోవలసిన ఆవశ్యకత అనునిత్యం ఎదురౌతుంది. అందుకుగానూ ఈ భాషలలోని అంశాలను అనువాదం చేయగల నైపుణ్యం పెంపొందించుటకుగానూ, **'అవగాహన చేసుకుందాం-అనువాదం చేద్దాం'** పొందుపరచబడింది.

8. తెలుగు భాషాసౌందర్యాన్ని, మాధుర్యాన్ని ఆస్వాదించే ప్రేరణ, భాషలలో గమ్మత్తును తెలుసుకొని ఆనందించే అవకాశం తద్వారా మాతృభాషపై మమకారం పెంపొందించుట కొరకు **'భాష-సౌందర్యం'**,**'భాష-గమ్మత్తు'** ఇవ్వడం జరిగింది. ఉపాధ్యాయులు ఈ విధంగా ప్రోత్సహిస్తు, విద్యార్థుల సహభాగంతో మరికొన్ని తయారు చేయవచ్చు.

9. పఠనం అనేది చక్కని అభిరుచి. దానిని పెంపొందించాలనే దృష్టితో **'గ్రంథాలయ సమయం'** అచ్చటచ్చట చేర్చబడింది. అది ప్రత్యక్షంగా తప్పక అమలు జరిగే విధంగా చూడాలి. అందులకుగాను పత్రికల కత్తిరింపులను, అంతర్జాలాన్ని ఉపయోగించుచూ సునాయాసంగా సాధ్యపరచవచ్చు. అంతేగాక పాఠ్యపుస్తకంలో కేవలం పఠనం కోసం కూడా ఒక పాఠం ఇవ్వడం జరిగింది.

10. అధ్యన నైపుణ్యాలు: ఈ తరగతి పూర్తయ్యేసరికి లేఖనా సామర్థ్యం, అంతర్జాలం ద్వారా ప్రామాణికమైన సమాచారాన్ని గ్రహించి ఉపయోగించడం, సాధారణ నిఘంటువు, ఆన్‌లైన్ లభ్యమగు నింఘంటువులను ఉపయోగించడం మొదలగు విషయాల్లో నైపుణ్యాన్ని సంపాదించేటట్లు ప్రోత్సహించాలి.

# విషయ సూచిక


| క్రమ సంఖ్య | పాఠం పేరు | కవి/రచయిత | పుట సంఖ్య |
|---|---|---|---|
| 1. | సమైక్య భారత చరితం | – కీ.శే. గిడుగు రాజేశ్వరరావు | 1–3 |
| 2. | సంచిలో ఏనుగు | | 4–7 |
| 3. | సుభాషితాలు | | 8–10 |
| 4. | ప్రకృతి ధర్మం | – శ్రీ బెలగాం భీమేశ్వరరావు | 11–14 |
| * | మహిళా శాస్త్రవేత్తలు | | 15 |
| 5. | గురువులకిదే మా వందనం | – డా॥ ఆచార్య తిరుమల | 16–17 |
| 6. | దసరా | | 18–20 |
| 7. | సత్య మార్గము | – శ్రీ రెడ్డి రాఘవయ్య | 21–22 |
| 8. | కలం స్నేహం | | 23 |
| 9. | అన్నీ మంచి శకునాలే | – డా॥ మహీధర నళినీమోహన్ | 24–26 |
| 10. | పుస్తక ప్రియుడు | | 27–29 |
| 11. | పులగం – నెయ్యి | – శ్రీ పెండెం జగదీశ్వర్ | 30–32 |
| 12. | సాలెపురుగు – ఈగ | | 33–36 |
| 13. | విలువైనవి | – శ్రీమతి ఆకెళ్ళ వెంకట సుబ్బలక్ష్మి | 37–39 |

# 1. సమైక్య భారత చరితం

**నేపథ్యం:** భాషలు వేరైనా భావం ఒకటే అనే నానుడిని నిజం చేసే విధంగా **'మేరా భారత్ మహాన్'** అనే వాక్యాన్ని అదే అర్థం వచ్చేలా ఇంగ్లీషు, తెలుగు, మరాఠీ భాషలలోకి అనువదించండి.
భిన్నత్వంలో ఏకత్వం ప్రతిబింబింపచేస్తున్న మన సమైక్య భారతదేశాన్ని గురించి చదువుదాం.

సమతా మమతా సోదరభావం
సమైక్య భారత చరితమిది
సనాతనంగా జగతికి చూపిన
చక్కని జీవన మార్గ మిది || సమతా ||

ఉదాత్త భావన ఏ దెస చూచిన
ఒదిగి నుతించే వేద మిది
వసుధ జనులు ఒక కుటుంబమంటూ
పలికిన గురుకుల వాద మిది || సమతా ||

వివిధ మతాలూ విభిన్న భాషలు
వికసించిన ఉద్యానమిది
సకల సంస్కృతుల సమాదరించే
సుకవీంద్రుల ఆస్థాన మిది. || సమతా ||

సత్యదర్శనమె మతగమ్యముగా
చాటిన ఆశ్రమవాటి ఇది
విశ్వజనుల సంక్షేమం కోరే
విశాల హృదయుల వాసమిది || సమతా ||



సొంతవాక్యాల్లో ఉపయోగించండి:– • సోదర భావం • జీవన మార్గం • వికసించు • సంస్కృతి • వివిధ

## I. వినండి-సంభాషించండి.

1. మీ కుటుంబంలోని సభ్యులు ఎవరు?
2. మీ కుటుంబ సభ్యుల్లో ఒక వ్యక్తిని గురించి పది వాక్యాలు చెప్పండి.
3. నీకు ఏ ఏ భాషలు తెలుసు?

## II. పదజాలాన్ని పెంపొందించుకుందాం.

సమత = సమానత్వం; మమత = ప్రేమ;

చరితము = చరిత్ర; సనాతనము = ప్రాచీనము;

జగతి = ప్రపంచము, విశ్వము;

దెస = దిక్కు, దిశ; నుతించు = కీర్తించు;

వసుధ = భూమి;

సుకవులు = శ్రేష్ఠమైన కవులు

## III. వినండి-ఆలోచించండి-రాయండి.

### అ. సమాధానాలు రాయండి.

1. వేదాలెన్ని? అవి ఏవి?
2. భాష యొక్క ప్రయోజనం ఏమిటి?
3. దేనిని ఉద్యానవనంగా కవి భావించారు?

### ఆ. ప్రశ్నలకు జవాబులు రాయండి.

1. ప్రపంచానికి భారతదేశం చూపిన మార్గమేది?
2. గురుకుల వాసమేది?
3. విశాల హృదయులు కోరుకొనేదేమిటి?
4. భారతదేశ ఔన్నత్యాన్ని గురించి నీ అభిప్రాయం తెలియచేయి.

**భాష-గమ్మత్తు:**

| | |
|---|---|
| శ్రీకారం | —— ధికారం |
| ఉపకారం | —— కారం |
| —— —— కారం | ధి —— రం |
| —— రో —— కారం | ను —— కారం |
| —— ధ కారం | హా —— కారం |
| —— హంకారం | మ —— కారం |

## IV. అ. భాషావగాహన


### ఆ. గేయాన్ని ప్రకాశ పఠనం చేయండి. అందులోని ప్రాసపదాలతో పూరించండి.

| | | |
|---|---|---|
| చరితమిది | — | మార్గమిది |
| | — | |
| | — | |
| | — | |


**ఉక్తలేఖనం :-** ● సంక్షేమం ● ఉద్యానవనం ● ఆశ్రమవాటిక ● సంస్కృతి ● హృదయం ● వసుధ

## V. సృజనాత్మకత:

**ఆ. 1. భారతీయులంతా ఒకే కుటుంబంగా వుండాలంటే ఎలాంటి గుణాలు అలవరచుకోవాలి**




**2. భారతదేశంలో ఏ ప్రాంతం వారు ఏ భాషను భాషను మాట్లాడుతున్నారో అంతర్జాల సహాయంతో కింది ఆకృతిని పూర్తి చేయండి.**




**జట్టు పని:**

'జాతీయ సమైక్యత' గురించి ఒక గోడ చిత్రం (పోస్టర్) తయారు చేయండి. చిత్రం + నినాదాలు లేదా గేయంలోని కొన్ని వాక్యాలను కూడా ఉపయోగించవచ్చు. గోడ చిత్రం తయారు చేసినవారి పేర్లను కూడా అందులో వ్రాసి ప్రదర్శించండి.

**అవ్యయములు:**

లింగము, విభక్తి, వచనములు ఏ పదాలకు వుండవో అట్టి పదాలను అవ్యయాలు అంటారు.

కింది వాక్యాలు గమనించండి

1. పుస్తకం ఎక్కడ పెట్టావు? 2. అక్కడ వర్షం పడుతోంది 3. **ఔరా!** ఎంతటి తెలివైన బుడతడు

పై వాక్యాలలోని **'ఎక్కడ, అక్కడ, ఔరా'** వంటి పదాలకు లింగము కాని, వచనము కాని, విభక్తులు కాని లేవు. ఇట్టి పదాలను **అవ్యయాలు** అంటారు.

**నేనివి తెలుసుకున్నా, నేర్చుకున్నా.**




- భారతదేశపు గొప్పదనం
- ఇలాంటి గొప్పదేశంలో ఎలానడచుకోవాలి?

# ౨. సంచిలో ఏనుగు

**నేపథ్యం:**

ప్రశ్న:- పైనున్న రంగు గీతను చెరపకుండా చిన్నది చేయడం ఎలా? జవాబు :- దాని కన్నా పెద్ద గీత గీయడమే.
ప్రశ్న :- తివాచీని తొక్కకుండా, దూకకుండా ముందుకెళ్ళడం ఎలా? జవాబు :- తివాచీని చుట్టుకుంటూ వెళ్ళటమే.
దీనినే **సమయస్ఫూర్తి** అంటారు. ఈ పాఠంలో రామకృష్ణుడు సమయస్ఫూర్తితో ఏం చేశాడో చూద్దామా!

ఒక రోజు తెనాలి రామకృష్ణ కవి రాయలవారి సభకు చాలా ఆలస్యంగా వచ్చాడు. రాజుగారు రామకృష్ణుని ఆలస్యంగా ఎందుకు వచ్చావని అడిగారు.



"మహారాజా! నా చిన్న కొడుకు ఈవేళ చాలా మారాం చేశాడు. వాడిని సముదాయించి వచ్చేసరికి ఇంతసేపైంది" అన్నాడు రామకృష్ణుడు. దానికి రాయలవారు ఫక్కున నవ్వారు. "రామకృష్ణా! ఊరకే ఏదోసాకు చెప్పావుగానీ, పిల్లల్ని సముదాయించడం అంత కష్టమా?" అన్నారు.

"లేదు మహారాజా! చిన్న పిల్లలకి నచ్చజెప్పడం అంత సులభం కాదు. దానిని మించిన కష్టమైన పని ఇంకోటి లేదు. అది కావాలి, ఇది కావాలని మారాం చేస్తారు. ఇవ్వకపోతే ఏడుపు లంకించుకుంటారు. గదిమితే ఇంకాస్త రెట్టిస్తారు. ఇవన్నీ వేగడం, వారిని ఊరుకోబెట్టడం అతికష్టం!" అన్నాడు రామకృష్ణుడు.

రాయలవారు దీనికి ఏమాత్రం ఒప్పుకోలేదు పైగా రామకృష్ణుడు కోతలు కోస్తున్నాడని అనుమానించాడు.

"మహారాజా! మీరు అంగీకరిస్తే కొంతసేపు నేను చిన్న పిల్లవాడిగా మారాం చేస్తా. మీరు తండ్రిగా సముదాయించండి. పిల్ల చేష్టలెలా ఉంటాయో మీకు చూపిస్తాను" అన్నాడు రామకృష్ణుడు.

ఓ! దానికే ముంది అలాగే చేద్దామన్నారు శ్రీకృష్ణదేవరాయలు. రామకృష్ణుడు "ఇప్పుడంటే... ఇప్పుడే... మిఠాయి కావాలి అని మొండి పట్టుపట్టాడు.


"ఓస్ ఇంతేగదా! అని మహారాజు వెంటనే మిఠాయి తెప్పించాడు. కొంచెం తిన్నాక బజారు కెళదామని గోల చేశాడు రామకృష్ణుడు. మహారాజు అతన్ని తీసుకొని బజారుకి వెళ్ళాడు.

రామకృష్ణుడు వీధిలో అటూ ఇటూ పరుగెత్తసాగాడు. మహారాజుని కూడా తన వెంట



**సొంతవాక్యాలల్లో ఉపయోగించండి:-** • సముదాయించు • ఫక్కున నవ్వు • అతికష్టం • సతాయించు • కోతలుకోయు

పరుగెత్తించాడు. ఒక కొట్టు ముందు ఆగి రంగు రంగుల సంచి చూపించాడు. దానిని కొనమన్నాడు. రాజు ఆ సంచి కొన్నాడు. ఇంతలో ఒక ఏనుగు కనబడింది. అది కావాలని సతాయించాడు




రామకృష్ణుడు. చేసేది లేక మహారాజు ఆ ఏనుగుని కూడా కొన్నాడు.

అంతటితో ఊరుకోక ఆ ఏనుగుని తనుకొన్న సంచిలో పెట్టమన్నాడు రామకృష్ణుడు. ఏనుగు సంచిలో ఎలా పడుతుంది? దానికి బదులు ఇంకేదైనా అడగమన్నాడు రాజు.

అదేం కుదరదు. ఈ ఏనుగును ఈ సంచిలోనే పెట్టాలి. నాకింకే మీ వద్దు''. అని వేదించుకుతిన్నాడు రామకృష్ణుడు. కొంత సేపటికి మహారాజు విసిగిపోయాడు. ఓడిపోయానని ఒప్పుకున్నాడు. రామకృష్ణుడు నవ్వుకున్నాడు.

**ఉక్తలేఖనం:-** ● రామకృష్ణుడు ● కష్టము ● ఒప్పుకొను ● పిల్లచేష్టలు ● మిఠాయి ● శ్రీకృష్ణదేవరాయలు

## I. వినండి-సంభాషించండి.

1. పిల్లలు గొడవ ఎందుకు చేస్తారు?
2. పిల్లలు గొడవ చేస్తే మీరే విధంగా సముదాయిస్తారు?

## II. చదవండి-ఆలోచించండి-రాయండి.

### అ. పదజాలం పెంపొందించుకుందాం.

మారాం చేయుట = మొండిపట్టు పట్టుట, మంకుపట్టు పట్టుట;
సముదాయించడం = ఓదార్చడం;
సాకు = నెపము;
లంకించుకొనుట = మొదలు పెట్టుట;
గదుముట = గద్దించుట;
వేగడం = కాలం గడపడం;
కోతలు = గొప్పలు, బడాయి మాటలు;
అంగీకరించుట = ఒప్పుకొనుట;
సతాయించుట = బాధించుట;
విసుగు = చిరాకు;
తిప్పలు పెట్టుట = కష్టపెట్టుట.

### ఆ. సరియైన సమాధానానికి వలయం 'o' చుట్టండి.

1. సభకు ఆలస్యంగా వచ్చినది ________
   (అ) మహారాజు (ఆ) మంత్రి
   (ఇ) రామకృష్ణుడు (ఈ) సేనాపతి
2. రామకృష్ణుడు సంచిలో పెట్టమన్నది ________
   (అ) ఏనుగును (ఆ) మిఠాయిని
   (ఇ) పండ్లను (ఈ) బొమ్మలను
3. రామకృష్ణునితో ఓడిపోయానని ఒప్పుకున్నది ________
   (అ) మంత్రి (ఆ) సేనాపతి
   (ఇ) రాజు (ఈ) పిల్లవాడు

### ఇ. ఒక్కొక్క వాక్యంలో సమాధానాలు రాయండి. అవి ఏ పరిచ్ఛేదంలో ఉన్నాయో వాటి సంఖ్య రాయండి.

1. ఆలస్యంగా వచ్చిన రామకృష్ణుడు మహారాజుతో ఏమన్నాడు?
2. రామకృష్ణుడు ఏమని గోల చేశాడు?

3. రామకృష్ణుడు బజారులో ఏమేమి కొనమన్నాడు?

**ఈ. పాఠంలోని మొదటి రెండు పరిచ్ఛేదాలు చదివి ఇచ్చిన కృత్యాలు పూర్తి చేయండి.**

1. కింది వాక్యానికి తగిన విరామ చిహ్నాలు పెట్టండి
   మహారాజా నా చిన్నకొడుకు చాలా మారాం చేశాడు.
2. తప్పు/ఒప్పులను గుర్తించి రాయండి.
   1. రామకృష్ణుడు సభకు తొందరగా వచ్చాడు. (   )
   2. రాయల వారు ఫక్కున నవ్వారు. (   )

**ఉ. మూడు, నాలుగు వాక్యాల్లో సమాధానాలు రాయండి.**


1. చిన్న పిల్లలకి నచ్చచెప్పడం గురించి మహారాజుతో రామకృష్ణుడేమన్నాడు?
2. రామకృష్ణుడు రాజుని ఏమని సతాయించాడు?
3. రాజు ఓడిపోయానని ఎలా ఒప్పుకున్నాడు?

**ఊ. ఖాళీలను తగిన పదాలతో పూరించండి.**

(విసిగి, ఏనుగుని, ఆలస్యంగా, సులభం, ఫక్కున)

1. తెనాలి రామకృష్ణకవి సభకు ________ వచ్చాడు.
2. రాయల వారు ________ నవ్వారు
3. చిన్న పిల్లలకి నచ్చచెప్పడం అంత ________ కాదు
4. ఆ ________ తను కొన్న సంచిలో పెట్టమన్నాడు
5. కొంతసేపటికి మహారాజు ________ పోయాడు.

**భాష-గమ్మత్తు**




## III. భాషావగాహన

**అ. పుట సంఖ్య- 4లోని 4వ, 5వ పరిచ్ఛేదాలు చదివి, వానిలోని భాషాభాగాలు గుర్తించండి**

భాషాభాగాలు

| నామ వాచకం | సర్వనామం | క్రియ | విశేషణం | అవ్యయం |
|---|---|---|---|---|
| | | | | |

**ఆ. వ్యతిరేక పదాలు రాయండి.**

1. ముందు x [ ]
2. చిన్న x [ ]
3. కష్టం x [ ]
4. పిల్లలు x [ ]

**IV. సృజనాత్మకత**

**పాఠంలో రామకృష్ణుడు చేసిన మారాలను నాటకీకరణ చేయండి.**

- మిఠాయి కావాలనటం.
- అటు ఇటు పరుగెత్తించి సంచి కొనమనటం.
- ఏనుగును సంచిలో పెట్ట మనటం.

**విభక్తులు:**

రామకృష్ణుడు సభకు ఆలస్యంగా వచ్చాడు.

'సభ', 'అలస్యంగా' అనే రెండు పదాల మధ్య ఉన్న సంబంధాన్ని 'కు' అను వర్ణము తెలుపుతున్నది. 'కు' అను వర్ణము లేనట్లయితే పదాల మధ్య సంబంధం మనకు తెలియదు. ఈ విధంగా రెండు పదాల మధ్య సంబంధాలను తెలియజేయు వర్ణములు లేదా వర్ణ సముదాయమును 'విభక్తులు' అని అంటారు.

ఈ విభక్తులు ఎనిమిది రకాలు. అవి

| విభక్తులు | ప్రత్యయాలు |
|---|---|
| ప్రథమా విభక్తి | డు, ము, వు, లు |
| ద్వితీయా విభక్తి | నిన్, నున్, లన్, కూర్చి, గురించి |
| తృతీయా విభక్తి | చేతన్, చేన్, తోడన్, తోన్ |
| చతుర్థీ విభక్తి | కొఱకున్, కై |
| పంచమీ విభక్తి | వలనన్, కంటెన్, పట్టి |
| షష్ఠీ విభక్తి | కిన్, కున్, యొక్క, లోన్, లోపలన్ |
| సప్తమీ విభక్తి | అందున్, నన్ |
| సంబోధన ప్రథమా విభక్తి | ఓ, ఓయి, ఓరి, ఓసి |

కింది వాక్యాలలోని విభక్తులను గుర్తించండి.

1. చిన్న పిల్లలకి నచ్చచెప్పటం అంత సులభం కాదు.
2. మహారాజుని కూడా తనవెంట పరుగెత్తించాడు.
3. వీధిలో అటు ఇటు పరుగెత్తసాగాడు.
4. ఏనుగు సంచిలో ఎలా పడుతుంది.

**నేనివి నేర్చుకున్నా.**



- క్రమ శిక్షణను పాటించాలి.
- సమయం విలువ తెలుసుకోవాలి.
- సమయపాలన (టైం మేనేజ్‌మెంట) నేర్చుకోవాలి.

# 3. సుభాషితాలు

**నేపథ్యం:** ''పెద్దల మాట చద్ది మూట' వారు అనుభవంతో చెప్పిన మాటలు మనకు మార్గదర్శకమై మనల్ని సన్మార్గములో నడిపిస్తాయి. అట్టివే సుభాషితాలు కూడా ఇప్పుడు కొన్నింటిని నేర్చుకుందాం. ఆచరిద్దాం.

వెలుగురాక ముందె వేగనిదురలెమ్ము
ప్రొద్దుబొడవ నిదుర బోవరాదు
సోమరితనమేల శుచిశుభ్రములయందు
తెలిసి నడుచుకొమ్ము తెలుగుబిడ్డ.





పుస్తకముల నీవు పూవువోలెను చూడ
చింపబోకు మురికి చేయబోకు
పరుల పుస్తకముల ఎరువు తెచ్చితివేని
తిరిగి యిమ్మువేగ తెలుగుబిడ్డ.

నిలిపి కుదురైన దస్తూరి నేర్చుకొమ్ము
వ్రాయవలెను ముత్యాల సరాలరీతి
చదువువారలు విసిగి వేసారు నటుల
గొలుసు వ్రాతలు వ్రాయకు తెలుగుబిడ్డ.





కలిసికట్టు తనము ఘనముగా కావలె
ఆటకైన మంచి పాటకైన
ఐకమత్య భావమంతకంతకు బెంచి
తేజరిల్లవలయు తెలుగుబిడ్డ

సొంతవాక్యాలలో ఉపయోగించండి :- ● విసిగివేసారు ● ఘనముగా ● తేజరిల్లు ● ముత్యాలు ● పుస్తకము

## I. వినండి–సంభాషించండి.

1. మంచి దస్తూరి నేర్చుకోవడానికి నీవేం చేస్తావు?
2. ఐకమత్యం గురించి తెలిపే కథను నాటకీకరణం చేయండి.

## II. పదజాలం పెంపొందించుకుందాం.

1. వేగ = వేగంగా;
   ప్రొద్దుబొడవ = తెల్లవారిన తర్వాత.

భావం: ఓ తెలుగు బిడ్డా! తెల్లవారక ముందే నిద్రలేవాలి. ప్రొద్దు పొడిచేవరకు నిద్ర పోవడం మంచిది కాదు. శుచిశుభ్రముల యందు సోమరితనం వదలి నడచుకోవాలి.

2. పరులు = ఇతరులు; ఎరువు = అరువు

భావం: ఓ తెలుగు బిడ్డా! పుస్తకములను పూలవలె చూడుము. వాటిని చింపరాదు, మురికి చేయరాదు. ఇతరుల నుండి పుస్తకములు తెచ్చినచో వాటిని వీలైనంత తొందరగా తిరిగి ఇచ్చివేయాలి.

3. కుదురైన = చక్కనైన,
   దస్తూరి = వ్రాత, చేతివ్రాత;
   వేసారునటుల = విసిగి పోయేటట్లుగా.

భావం: ఓ తెలుగు బిడ్డా! కుదురుగా ముత్యములవలె వ్రాయుట నేర్చుకొనుము. చదివేవారికి విసుగు పుట్టునట్లుగా గొలుసు వ్రాతలు వ్రాయరాదు.

4. ఘనము = ఎక్కువ;
   తేజరిల్లుట = ప్రకాశించుట, వృద్ధి

భావం: ఓ తెలుగు బిడ్డా! ఆటలకైనా, పాటలకైనా కలిసిమెలిసి వుండుట ఎంతో అవసరం. ఐకమత్య భావమును అందరూ పెంపొందించుకొని అభివృద్ధిని పొందవలెను.

## III. చదవండి–ఆలోచించండి–రాయండి.

### అ. ఒక్కొక్క వాక్యంలో సమాధానాలు రాయండి.

1. ఏయే విషయాలలో సోమరితనం కూడదు?
2. ఏ విధంగా వ్రాయకూడదు?
3. అభివృద్ధిని ఏ విధంగా పొందవలెను?

### ఆ. మూడు, నాలుగు వాక్యాలలో జవాబులు రాయండి.

1. పుస్తకముల నెట్లు చూచుకొనవలెను?
2. వ్రాత గురించి కవి ఏమన్నాడు?

### ఇ. కింది ఖాళీలను కుండలీకరణాలలో ఇచ్చిన సరియైన పదాలతో పూరించండి.

(ఘనము, పూవు, వెలుగు, మురికి)

1. పుస్తకముల నీవు ______ వోలెను చూడు.
2. ______ రాకముందె వేగ నిదుర లెమ్ము.
3. కలిసికట్టు తనము ______ గా కావలె.

### ఆ. కింది పరిచ్ఛేదాన్ని చదివి పక్క పుటలోని ప్రశ్నలకు జవాబులు రాయండి.

ఈ సృష్టిలో ప్రతి జీవికి, మొక్కలకు సూర్యరశ్మి అవసరం. సూర్యరశ్మి వలన చాలా ఉపయోగాలున్నాయి. మన ఆరోగ్యానికి సూర్యరశ్మి బాగా సహకరిస్తుంది. దృఢమైన ఎముకలకు 'డి' విటమిన్ అవసరం. 'డి' విటమిన్ రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అలాంటి విటమిన్ 'డి' సూర్యరశ్మి నుండి మనకు లభిస్తోంది. రోగకారక క్రిములను నాశనం చేయటంలో సూర్యరశ్మి చాలా శక్తివంతమైనది. కానీ గంటల తరబడి ఎండలో వుండటం, నడవడం చేస్తే 'వడదెబ్బ' తగులుతుంది. రోజూ కొద్ది సేపు నీరెండలో నిలబడితే మంచి ఆరోగ్యం.

**ఉక్తలేఖనం :–** ● ప్రొద్దుబొడవ ● తెలుగు బిడ్డ ● దస్తూరి ● తేజరిల్లు

ప్రశ్నలు:-

1. 'డి' విటమిన్ దేనిని పెంచుతుంది?
2. వడదెబ్బ ఎందుకు తగులుతుంది?
3. సూర్యరశ్మి ఉపయోగాలను రాయండి.

**IV. భాషావగాహన**

**వ్యతిరేక పదాలను పద్యభాగంలో వెతికి రాయండి.**

1. చీకటి x [ ]
2. చురుకుతనం x [ ]
3. అశుభ్రముగా x [ ]
4. చెడు x [ ]

**V. సృజనాత్మకత:-**

1. మీ గురించి మీరు ఐదు వాక్యాలు రాయండి.

- నేను వీటిని చేస్తాను.
- నేను వీటిని చేయడం నేర్చుకుంటున్నాను.
- నా మిత్రుడు/మిత్రురాలిని చూసి వీటిని నేర్చుకోవాలనుకుంటున్నాను.

2. ఒక చిన్న సమాచారాన్ని రాసుకోండి. జట్టులోని ప్రతి ఒక్కరు దానిలో ఒక పదం మార్చి పక్కవారికి చెప్పండి. చివరికి ఆ సమాచారం ఏమవుతుందో చూడండి.

ఉదా:

| | | | |
|---|---|---|---|
| మీరంతా<br>పీటర్ ఇంటికి రండి.<br>జట్టు పని చేద్దాం. | మీరంతా<br>రూప ఇంటికి రండి.<br>జట్టుపని చేద్దాం. | మీరంతా<br>రూప ఇంటికి రండి.<br>బొమ్మలు చేద్దాం. | మీరంతా<br>పాఠశాలకు రండి.<br>బొమ్మలు చేద్దాం. |

**భాష-గమ్మత్తు**

**కింది పదాలు, చిత్రాల ఆధారంగా పాట రాయండి.**

చిట్టి




అమ్మ కొట్టిందా?

తోటకెళ్ళావా?



తెచ్చావా?



లోపెట్టావా? గుటుక్కు మింగావా?

**పాట**

.......................................

.......................................

.......................................

.......................................

.......................................

.......................................



**నేనివి నేర్చుకున్నా.**



- సోమరితనం వదలి నడచుకోవడం
- ఐకమత్యభావమును పెంపొందించుకోవడం

**గ్రంథాలయ సమయం:**

- వేమన, సుమతీ శతక పద్యాలను చదవండి. నచ్చిన వాటిని తరగతిలో రాగయుక్తంగా పాడండి.

# 4. ప్రకృతి ధర్మం



**నేపథ్యం:** అమ్మ మనసు మెత్తగా
పిట్ట కూత కమ్మగా
పుట్ట తేనె తియ్యగా
చెట్టు నీడ చల్లగా..
ఉంటాయని మనకు తెలుసు కదా!
అంటువంటి చెట్లని మనం రక్షిస్తే
అవి మనల్ని రక్షిస్తాయి.
అనే విషయాన్ని ఋజువు చేస్తున్న
ఈ పాఠాన్ని ఇప్పుడు చదువుదామా!

పూర్వం ధనపురి అనే గ్రామముండేది. అది పాడిపంటలకు సిరి సంపదలకు నిలయమై విలసిల్లేది. ఊరికి సమీపంలో ఉన్న కొండలను, వనాలను ఆ ఊరి ప్రజలు దేవతలుగా కొలిచేవారు. ఊళ్ళో చెట్లను నాటి బిడ్డల్లా సాకేవారు.

ధనపురి గ్రామస్తులకు ఒక నియమం ఉండేది. వంటకయినా, ఇంటి నిర్మాణానికయినా ఎండి మోడైన చెట్లనే ఉపయోగించాలి. పచ్చని చెట్ల జోలికి పోరాదు.

తరాలు మారాక ఆ గ్రామంలో ఊరివాళ్ల బుద్ధులు పెడదారి పట్టాయి. ప్రజలు ధనాశాపరులయ్యారు. సంపాదన కోసం కలప వ్యాపారం ప్రారంభించారు. అందువల్ల ఊరు చుట్టు ప్రక్కల ఉన్న చెట్లు తగ్గిపోయాయి. కొండల మీదున్న చెట్లు తగ్గిపోయాయి. పచ్చగా మిసమిసలాడే పరిసరాలు బోసిపోయాయి.

అప్పటి నుంచి ధనపురి వాసులకు కష్టాలు ప్రారంభమయ్యాయి. ఆ ప్రాంతంలో వర్షాలు తగ్గిపోసాగాయి. పొలాలు బీడుగా మారిపోయాయి. కరువంటే ఎలా ఉంటుందో ధనపురి ప్రజలకు తెలిసొచ్చింది. అమ్మి, డబ్బు చేసుకోవడానికి చెట్లన్నీ అయిపోయాయి.



**ఉక్తలేఖనం:–** ● గ్రామస్తులు ● పచ్చని చెట్టు ● చుట్టుప్రక్కల ● ఆశ్చర్యపోవుట ● గడ్డిమొక్కలు ● విలసిల్లు

చేసేదేమీ లేక ప్రజలు బతుకుదెరువు కోసం వలస పోయారు. కొన్నాళ్లకు ధనపురి మట్టిదిబ్బయింది.

చాలా సంవత్సరాల తరువాత పుట్టిన ఊరు మీద మమకారంతో ఒక వ్యక్తి ధనపురి చూడడానికి వచ్చాడు. దారంతా మొక్కలు, గుబురు పొదలతో నిండి ఉంది. అక్కడక్కడా కొత్తగా వెలసి పెరుగుతున్న చెట్లు కనిపించాయి. ఆ ప్రాంతం అడవిని తలపించింది. వచ్చిన వ్యక్తి పరిసరాలను చూస్తూ ఆశ్చర్యపోసాగాడు. గ్రామముండే ప్రాంతంలో అడుగు పెట్టేసరికి అతడికి ఊరిమధ్యలో ఒక పూరిపాక కనిపించింది. దగ్గరకు వెళ్ళి చూసేసరికి అందులో ఒక సాధువు కనిపించాడు.

మొదట బిత్తరపోయి తరువాత తేరుకొని ఆ వ్యక్తి సాధువుకు నమస్కరించి, స్వామీ నా పేరు వీరయ్య గతంలో ధనపురి వాసిని! కరవొచ్చిపడడంతో అందరితోపాటు నేనూ ఊరు విడిచి వెళ్లాను. ఇక్కడ నేను చూస్తున్నది చిత్రంగా ఉంది. నీటి చుక్కలేని చెరువులు నీటితో నిండుగా కనిపించాయి. చెట్టూ చేమ అంతరించిన ప్రాంతం పచ్చదనంతో కళకళలాడుతుంది. ఇది ఎలా సాధ్యమయింది?" అని అడిగాడు.

దానికి సాధువు మందహాసం చేశాడు. "నాయనా! వికసించడం ప్రకృతి సహజ గుణం! స్వార్థపరుల వల్లనే మీ ఊరికి కరువు వచ్చింది. మీరంతా ఎప్పుడయితే ఈ ప్రాంతం వదిలి వెళ్లారో హాని జరగడం తగ్గింది. ప్రకృతి దానికదే వికసించింది. ఇందులో వింతలేదు!" వీరయ్య సందేహాలను తీర్చాడు సాధువు!

సాధువు మాటలు విన్న వీరయ్య ఆ మాటల్లోని సత్యాన్ని గుర్తించాడు. క్రమేపీ ఊరి జనమంతా తిరిగి ధనపురికి వచ్చి చేరారు.

పర్యావరణానికి భంగం కలుగకుండా జీవించడం అలవర్చుకున్నారు.

ధనపురి పూర్వవైభవాన్ని పొంది ఆదర్శగ్రామమయింది.

---

**I. వినండి–సంభాషించండి.**

1. గ్రామాలకు, పట్టణాలకు ఉన్న సామ్య భేదాలు.
2. చెట్లవలన ఉపయోగాలు.

**II. కొత్త పదాలు తెలుసుకుందాం.**

సిరిసంపదలు = ఐశ్వర్యము;

పెడదారి = తగని మార్గము;

తరగిపోవు = తగ్గిపోవు; మమకారము = ప్రేమ;

భంగము కలుగకుండా = అడ్డురాకుండా.

**III. పాఠాన్ని ఒక్కొక్కరుగా తరగతిలో ప్రకాశపఠనం చేయండి.**

**IV. వినండి–ఆలోచించండి–రాయండి.**

**అ. ఒక్కొక్క వాక్యంలో సమాధానాలు రాయండి.**

1. ధనపురి ప్రజలు వేటిని ఆరాధించేవారు?
2. తరాలు మారడంతో ప్రజలు ఏ విధంగా మారారు?
3. చెట్లు తగ్గిపోవడంతో గ్రామంలో ఏం మార్పు వచ్చింది?
4. ప్రకృతి సహజగుణమేంటి?

**ఆ. మూడు, నాలుగు వాక్యాల్లో సమాధానాలు రాయండి.**

1. ధనపురి వాసులకు ఎప్పటి నుంచి కష్టాలు ప్రారంభమయ్యాయి?
2. ధనపురిని చూడటానికి వచ్చిన వ్యక్తి ఎందుకు ఆశ్చర్యపోయాడు?
3. 'ప్రకృతి ధర్మం' అన్న పాఠం నుండి మీరు ఏం తెలుసుకున్నారు?


**ఇ. పాఠంలోని జంట పదాలను ఏరి రాయండి**

ఉదా:– పాడిపంటలు

1. ____________________
2. ____________________
3. ____________________

**సృజనాత్మకత**

- రాయండి-ఆనందించండి.
- ఉపాధ్యాయుని సహాయంతో ఒక ప్రశ్నావళిని తయారు చేసుకొని మీ పరిసరాలలోని ప్రజలు వలస వచ్చుటకు గల కారణాలను ముఖాముఖి ద్వారా తెలుసుకొని నమోదు చేసుకోండి.
- మీ పరిసరాలలోని కొందరు స్వగ్రామం నుండి వలస వచ్చుటకు గల కారణాలను అడిగి తెలుసుకొని పక్కనున్న ఆకృతిలో రాయండి.




**భాషతో ఆడుకుందాం. భాష నేర్చుకుందాం:**

కర్ర గాని కర్ర = జీలకర్ర

హారం గాని హారం = ______________

దేహం గాని దేహం = ______________

మామ గాని మామ = ______________

దేశం గాని దేశం = ______________

దారం గాని దారం = ______________

కాయ గాని కాయ = ______________

దార గాని దార = ______________




**అవగాహన చేసుకుందాం-అనువాదం చేద్దాం - తగిన చిత్రాన్ని గడిలో గీద్దాం.**

गावाजवळ नदी, ______________

नदीत पाणी। ______________

तीरावर झाड, ______________

झाडावर चिमणी। ______________

चिमणी गाई, ______________

चिवचिव गाणी। ______________

## V. భాషావగాహన

**అ. వాక్యాంగాలు గుర్తించి పట్టికలో రాయండి.**

1. ప్రజలు చెట్లను బిడ్డల్లా సాకేవారు.
2. ప్రజలు కలప వ్యాపారం ప్రారంభించారు.
3. సాధువు వీరయ్య సందేహాలను తీర్చాడు.

| కర్త | కర్మ | క్రియ |
|---|---|---|
| | | |
| | | |
| | | |

**ఆ. గీతగీసిన పదాలను పాఠంలోని సమానార్థక పదాలతో పూరించండి.**

1. పర్యావరణానికి ఇబ్బంది కలుగకుండా జీవించారు.
2. ఒక వ్యక్తి పుట్టిన ఊరి మీద ప్రేమతో ధనపురికి వచ్చాడు.
3. ఊరి మధ్యలో ఒక గుడిసె కనిపించింది.
4. వీరయ్య ఆ మాటలల్లోని నిజాన్ని గ్రహించాడు.

**ఇ. గీతగీసిన పదాలు కుండలీకరణంలో ఇచ్చిన భాషాభాగాలతో రాయండి. (నామవాచకం, అవ్యయం, విశేషణం, సర్వనామం, క్రియ)**

1. ఊరు చుట్టుప్రక్కల ఉన్న చెట్లు తగ్గిపోయాయి.
2. అప్పుడు ఊరి ప్రజలకు కష్టాలు ప్రారంభమయ్యాయి.
3. వీరయ్య ధనపురి చూడటానికి వచ్చాడు.
4. అతడికి ఊరిమధ్యలో ఒక పూరిపాక కన్పించింది.
5. వ్యవసాయం చేసి చక్కని ఫలితం సాధించాడు.

**ఈ. 'చెట్లను మనం రక్షిస్తే, మనల్ని చెట్లు రక్షిస్తాయి'' అనే అంశంపై పది వాక్యాలలో సొంత వాక్యాలలో వ్యాసం రాయండి.**



**కింది వాక్యాలను గమనించండి.**

1. చుట్టం చూసిపోదామని వచ్చెను.
2. ఆమె అతని మంచి చెడ్డలు అడిగింది.

పై వాక్యాలు 'నిశ్చయ' విషయాన్ని తెలియజేయుచున్నవి, ఇట్టి వాక్యాలను **''నిశ్చయార్థక వాక్యాలు''** అని అంటారు.

1. అతడు పాఠశాలకు రాలేదు. 2. నాకు పాట పాడటం రాదు.

పై వాక్యాలలో భావం వ్యతిరేకమైన అర్థాన్ని తెలుపుతున్నాయి. ఇట్టి వాక్యాలను **''వ్యతిరేకార్థక వాక్యాలు''** అని అంటారు.

1. నీవు ఎక్కడికి వెళ్ళావు? 2. ఈ రోజు పాఠశాలకు సెలవా?

పై వాక్యాలు ఇతరులను అడుగుతున్నట్లుగా ఉన్నవి. ఇతరులను ప్రశ్నించునట్లు ఉండే ఇటువంటి వాక్యాలను **'ప్రశ్నార్థక వాక్యాలు'** అని అంటారు.

1. ఆహా! నెమలి ఎంత అందంగా పురివిప్పి ఆడుతోంది. 2. ఔరా! ఎంతపని చేశావు.

పై వాక్యాలు ఆశ్చర్యాన్ని, విచారాన్ని తెలియజేయుచున్నవి. ఇటువంటి వాక్యాలను **'ఆశ్చర్యార్థక' వాక్యాలు** అని అంటారు.

- **కింది వాక్యాలను ప్రకాశపఠనం చేసి అవి ఏ రకానికి చెందినవో గుర్తించి రాయండి.**

1. ఊళ్ళో చెట్లను నాటి బిడ్డల్లా సాకేవారు. 2. నాయనా! వికసించడం ప్రకృతి సహజగుణం.
3. పచ్చని చెట్ల జోలికి పోరాదు. 4. ఇది ఎలా సాధ్యమయింది?

**నేనివి నేర్చుకున్నా.**



- ప్రకృతి వనరులను పొదుపుగా వాడుకొనుట. • చెట్లను నాటుట, రక్షించుట.

# మహిళా శాస్త్రవేత్తలు

పఠనం :



**ఫుట్‌పెడల్ ట్రాష్‌కేన్:-** ఒంగకుండా, కాలితోనొక్కి చెత్తడబ్బా మూతని తెరిచే పద్ధతిని **లిలియన్** అనే అమెరికన్ మహిళ కనిపెట్టింది. ఫ్రిజ్ తలుపు లోపల షెల్ఫులు, ఎలక్ట్రిక్ ఫుడ్ మిక్సర్ ఇంకా వంటగదిలో ఉపయోగించే ఎన్నింటినో ఆమె కనిపెట్టింది.



**పేపర్ బేగ్:-** 1860లో **మార్గరెట్‌నైట్** అనే ఆమె పేపర్ ఫ్యాక్టరీలో పని చేస్తూ పేపర్ బేగ్‌ని తయారు చేసే యంత్రాన్ని కనుగొంది. ఇంకా రోటరీ ఇండేన్ షో కటింగ్ మిషన్ లాంటి అనేక యంత్రాలు కనిపెట్టింది.



**డిష్ వాషర్:-** ఐశ్వర్యవంతుడైన వ్యాపారి భార్య **జోసేఫీన్** తరచు పార్టీలు ఇచ్చేది. పాత్రలు కడిగేటప్పుడు పనివాళ్ళు కప్పులని పగలకొడుతుండటంతో అంట్లు తోమే యంత్రాన్ని 1886లో కనిపెట్టి పేటెంట్ పొంది, 1961లో 'వర్ల్‌పూల్' కార్పొరేషన్‌కు అమ్మింది.



**విండ్ షీల్డ్ వైపర్స్:-** 1900 లో వర్షంలో లేదా మంచులో బస్‌ని డ్రైవ్ చేసేప్పుడు డ్రైవర్ మధ్య మధ్యలో వాహనాన్ని ఆపి ముందు అద్దం తుడవడం గమనించిన **మేరీ ఏండర్సన్** అద్దాన్ని యాంత్రికంగా తుడిచే విండ్ షీల్డ్ వైపర్స్‌ని కనుక్కుంది. ఇప్పుడు వైపర్స్ లేని కార్లే లేవు.

**పై పత్రికా కత్తిరింపును చదివి ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

1. డిష్‌వాషర్‌ను ఎవరు కనిపెట్టారు?
2. మేరీ ఏండర్సన్ విండ్ షీల్డ్ వైపర్ ఏ విధంగా కనిపెట్టింది?
3. వ్యతిరేక పదాలు రాయండి.
   1. కష్టపడు x 2. లోపల x
4. పర్యాయపదాలు రాయండి.
   1. మహిళ : 2. హిమము:

**ప్రాజెక్టుపని :-** మీకు నచ్చిన కొందరు శాస్త్రజ్ఞులు – వారి వివరణలు – ఆవిష్కరణలు గురించి అంతర్జాలంలో విషయాన్ని సేకరించి చిత్రాలతో సహా ఆల్బమ్ తయారు చేయండి.

# 5. గురువులకిదె మా వందనం

**నేపథ్యం:** గురువు అంటే మనలోని అజ్ఞానాన్ని పారద్రోలి జ్ఞానజ్యోతిని వెలిగించేవాడు అని అర్థం. అందుకే 'గురుర్బ్రహ్మ, గురుర్విష్ణు, గురుర్దేవో మహేశ్వరా' అని గురువుని మనం గౌరవిస్తాం, అటువంటి గొప్ప గురువు గురించి ఇప్పుడు తెలుసుకుందాం!



చదువు నేర్పే గురువులకిదె మా వందనం
జ్ఞాన దాతల చరణధూళికి వందనం

శాంతమూర్తులు – స్వచ్ఛకీర్తులు
సుజన చంద్రులు – సుగుణసాంద్రులు
గురులు – సురతరులు చదువు...

రామునికి – విలువిద్య నేర్పెను
మౌని విశ్వామిత్రుడు
కృష్ణునే చదివించే
సాందీప జ్ఞాని పవిత్రుడు

ఎంత ఘనులకునైన గాని
గురువులే ప్రత్యక్ష దేవులు చదువు...

రాధాకృష్ణులు – రామకృష్ణులు
విశ్వకవులు – వివేకానందులు
శంకరులు – వేదవ్యాసులు
ఎందరెందరో జగద్గురువులు చదువు...

కోటి సూర్యులున్న – కోటి చంద్రులున్న
గురువు మాట లేకుండా – ఎదచీకటి పోతుందా?
జ్ఞానజ్యోతి వెలిగించి – మము ప్రగతికి నడిపించె
గురువే బ్రహ్మ గురువే విష్ణువు – గురువే మహేశ్వరుడు

ఆ త్రిమూర్తి రూపునకిదె వందనం
ఆ దరుంతరంగున కిదె వందనం చదువు...

సొంతవాక్యాలు:– ● స్వచ్ఛకీర్తులు ● పవిత్రుడు ● ఘనులు ● ప్రగతి

## I. వినండి-చెప్పండి

'గురుపూర్ణిమ', 'ఉపాధ్యాయ దినోత్సవం' గురించి తెలుసుకోండి. తరగతిలో చర్చించండి.

## II. పదజాలం పెంపొందించుకుందాం.

1. జ్ఞాన దాతలు = జ్ఞానమునిచ్చేవారు;
   చరణధూళి = పాదాల దుమ్ము;
   స్వచ్ఛకీర్తులు = స్వచ్ఛమైన కీర్తి గలవారు.

భావం: చదువు (విద్య)ను నేర్పే గురువులకు మా నమస్కారం. జ్ఞానాన్నిచ్చే గురువుల పాదధూళికి నమస్కారం. ఆ గురువులు శాంతము మూర్తీ భవించిన వారు, స్వచ్ఛమైన కీర్తిగలవారు, చంద్రుని వంటి వారు, మంచి గుణము గల సముద్రుని వంటివారు. అట్టి గురువులు దేవతలతో సమానమైనటువంటివారు.

2. మౌని = ముని; జ్ఞాని = జ్ఞానవంతుడు;
   పవిత్రుడు = పవిత్రమైన మనస్సు గలవాడు;
   ఘనులు = గొప్పవారు;
   ప్రత్యక్ష దేవులు = కనబడే దైవంవంటివారు.

భావం: ముని విశ్వామిత్రుడు శ్రీరామ చంద్రునకు విద్యనేర్పెను. జ్ఞాని, పవిత్రుడైన సాందీపముని కృష్ణుని చదివించెను. ఎంతటి గొప్పవారికైనను గాని గురువులే కనబడే దైవాలు.

3. విశ్వకవులు = ప్రపంచానికే కవులు;
   జగద్గురువులు = ప్రపంచానికే గురువులు

భావం: రాధాకృష్ణులు, రామకృష్ణులు, విశ్వకవియైన రవీంద్రనాథ ఠాగోర్, వివేకానందులు, ఆదిశంకరాచార్యులు, భారతం రాసిన వేద వ్యాస మహర్షి మరెంతంత మందో ప్రపంచానికే గురువులు.

4. ఎద = హృదయము, మనస్సు;
   జ్ఞాన జ్యోతి = జ్ఞాన మనెడి జ్యోతి;
   ప్రగతి = అభివృద్ధి.

భావం: కోటి సూర్యులున్నను, కోటి చంద్రులున్నను గురువు మాట లేకుండా హృదయం నందలి చీకటి పోదు. గురువులే జ్ఞానమనెడి జ్యోతిని వెలిగించి మనల్ని అభివృద్ధివైపుకు నడిపించే గురువే బ్రహ్మ, విష్ణువు, మహేశ్వరుడును.

## III. చదవండి-ఆలోచించండి-రాయండి.

### అ. కృత్యాన్ని పూర్తి చేయండి.

1. రామునికి, కృష్ణునికి విద్య నేర్పిన గురువులు
2. ఇద్దరు జగద్గురువులు

### ఆ. మూడు, నాలుగు వాక్యాలలో జవాబులు రాయండి.

1. గురువు ఎటువంటి వారు?
2. గురువులే ప్రత్యక్ష దేవుళ్ళని ఎట్లు చెప్పవచ్చును?
3. గురువు మాట ఎటువంటిది?

## IV. భాషావగాహన

### అ. వ్యతిరేకపదాలు రాయండి.

1. కీర్తి x
2. సుగుణము x
3. జ్ఞానము x
4. పవిత్రుడు x

### ఆ. వాచకాలు రాయండి.

1. మౌని  2. రాధ
3. జ్యోతి  4. కృష్ణుడు

- సంగణకములోని నిఘంటువు (ఆన్‌లైన్ డిక్షనరి) సహాయంతో కఠినపదాలకు అర్థాలు తెలుసుకోండి.
- పాఠములో వచ్చిన గురువులను గురించి అంతర్జాలంలో అధిక వివరాలు తెలుసుకోండి.

**నేనివి నేర్చుకున్నా.**



- గురువుల గొప్పదనం గురించి.
- గురువులను గౌరవించుట.

**ఉక్తలేఖనం :-** • స్వచ్ఛకీర్తులు • విశ్వామిత్రుడు • రాధాకృష్ణులు • జ్ఞానజ్యోతి

# 6. దసరా

(అవి దసరా నవరాత్రుల రోజులు. అది ముంబయిలో ఒక కాలని. కాలని మధ్యలో చక్కగా అలంకరించిన రంగురంగుల షామియానా, అందులో ఒక మూలకోలాటం కర్రలు, వాయిద్యాలు ఉన్నాయి. కొన్ని కుర్చీలు కూడా వేసి వున్నాయి. ఆహూతులు అందరితో ఆ ప్రాంగణం కళకళలాడుతోంది. ఇంకొద్ది సేపట్లో కోలాటం (దాండియా) గర్భానృత్యం మొదలవుతాయి. పిల్లలంతా ఒక చోట చేరారు. ప్రణవి వాళ్ళ నాన్నమ్మతో వచ్చింది.)



**ప్రణవి** : నాన్నమ్మా! వీళ్ళంతా నా స్నేహితులు. గౌరవ్, షబ్నమ్, లక్కీ సింగ్, మేరి.

**పిల్లలు** : (ముక్త కంఠంతో/ఒక్కసారిగా) నమస్కారం నాన్నమ్మ.

**నాన్నమ్మ** : మీ అందరికీ నా ఆశీస్సులు. మిమ్మల్ని ఇలా కలుసుకోవడం నాకు చాలా ఆనందంగా ఉంది.

**లక్కీ సింగ్** : ఈ తొమ్మిది రోజులు ఎంతో సంతోషంగా గడిచాయి. రేపు దసరా!

**షబ్నమ్** : మళ్ళీ సంవత్సరం ఆగితే కాని దసరా రాదు. ఈ సరదా కూడా రాదు.

**గౌరవ్** : మీరు పండుగల గురించి రకరకాల విషయాలు, కథలు చెప్తారని ప్రణవి చెప్పింది. ఈ రోజు మీరు మాకు దసరా గురించి చెప్తారా!

**నాన్నమ్మ** : తప్పకుండా! ఈ పండుగని శరదృతువులో ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి దశమి వరకు జరుపుతారు. ఈ తొమ్మిది రోజులు దేవీ పూజలు చేస్తారు. అందువలన ఈ పండుగను 'దేవీ నవరాత్రులు' అని కూడా అంటారు.

**మేరి** : క్రీస్తు పుట్టిన రోజును క్రిస్మస్‌గా జరుపుకుంటాం. మరి ఈ దసరా ఏ సందర్భంగా చేస్తారు.

**నాన్నమ్మ** : పూర్వం మహిషాసురుడు అనే రాక్షసుడు దేవతలను, ప్రజలను బాధించేవాడు. వారంతా విష్ణుమూర్తికి, శివునికి మొరపెట్టుకున్నారు. వారు దేవిని సృష్టించి అనేక ఆయుధాలు బహుకరించారు. ఆమె మహిషాసురునితో తొమ్మిది రోజులు యుద్ధం చేసి చివరికి ఆ దుర్మార్గుని సంహరించింది. ఆ ఆనందంతో ప్రజలు ఈ పండుగను జరుపుకుంటున్నారు.

**ప్రణవి** : నాన్నమ్మా! దసరా పండుగను విజయదశమి అని కూడా అంటారు కదా! ఎందుకు?

**నాన్నమ్మ** : పాండవులు ఈ దశమి రోజున శమీవృక్షాన్ని పూజించి ఆయుధాలు ధరించి కౌరవులపై విజయం సాధించారు. అదే విధంగా శ్రీరాముడు ఈ దశమి నాడే దేవీవ్రతం చేసి రావణాసురుని సంహరించి విజయం పొందాడు. అందుకే దీన్ని విజయదశమి అంటారు.

**లక్కీ సంగ్ :** భారతదేశం అంతా ఈ సమయంలో దాండియా ఆడుతారా?

**నాన్నమ్మ :** లేదు. దక్షిణ భారతదేశంలో కొన్ని ప్రాంతాలలో బొమ్మల కొలువులు పెడతారు. వాహన పూజలు, ఆయుధ పూజలు చేస్తారు. వివిధ రంగులు పూసుకొని దసరా వేషాలు వేస్తారు. వాటిలో పులి వేషం ముఖ్యమైనది.

**మేరీ :** మరి ఉత్తర భారతదేశంలో ఏం చేస్తారు?

**నాన్నమ్మ :** ఉత్తర భారతంలో రామలీల ఉత్సవాలు జరుపుతారు. పిల్లలు, పెద్దలు కలిసి దాండియా కూడా ఆడ్తారు.

**గౌరవ్ :** నేను క్రిందటి దసరా పండుగకు మా అత్తయ్య వాళ్ళింటికి ఖమ్మం వెళ్ళాను. అక్కడ బతుకమ్మ పండుగ అని చేశారు. రకరకాల పూలతో బతుకమ్మని అలంకరించి దాని చుట్టూ పాటలు పాడుతూ చప్పట్లు చరుస్తూ తిరిగారు. చివరకు నీళ్ళలో నిమజ్జనం చేసారు.

**నాన్నమ్మ :** ఇన్ని విషయాలు తెలుసుకున్న తర్వాత మీకేం అనిపిస్తుందో చెప్పండి.

**పిల్లలు :** చెడు మీద ఎప్పుడూ మంచి గెలుస్తుంది అనిపిస్తుంది.

**నాన్నమ్మ :** ఔనౌను. నిజమే. అదిగో మీ దాండియా మొదలైంది. వెళ్ళండి. నేను ఇక్కడ కూర్చుని మిమ్మల్ని చూస్తాను.

---

## I. వినండి-సంభాషించండి.

1. జాతీయ పండుగలు అంటే ఏమిటి? అవి ఏవి?
2. నీకు నచ్చిన పండుగను గూర్చి మిత్రునికి వివరించు.
3. క్రిస్మస్, రంజాన్ పండుగలు ఎలా జరుపుకుంటారు? చర్చించండి.

## II. చదవండి-ఆలోచించండి-రాయండి.

### అ. కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

1. దసరా పండుగ ఎప్పుడు జరుపుకుంటారు?
2. మహిషాసుర వృత్తాంతాన్ని తెలపండి.
3. 'విజయదశమి' అని ఎందుకన్నారు?
4. దక్షిణ భారతంలో ఈ దసరా పండుగ ఎలా జరుపుతారు?
5. దసరా పండుగ ఉత్తర భారతంలో జరుపుకునే తీరును వివరించండి.

### ఆ. కింది పండుగలు ఏయే మాసాల్లో వస్తాయో ఆలోచించి జతపరచండి.

| | |
|---|---|
| 1. కృష్ణాష్టమి | అ. ఆశ్వయుజం |
| 2. వినాయక చవితి | ఆ. చైత్రం |
| 3. ఉగాది | ఇ. శ్రావణం |
| 4. దసరా | ఈ. భాద్రపదం |

### ఇ. ఖాళీలను సరియైన పదాలతో పూరించండి.

1. దసరా పండుగను ________ జరుపుకుంటారు.
   (అ) మూడు రోజులు (ఆ) తొమ్మిది రోజులు
2. దసరా పండుగను ________ అని కూడా అంటారు.
   (అ) భోగి (ఆ) విజయదశమి
3. పూర్వం ________ అనే రాక్షసుడు దేవతలను, ప్రజలను బాధించేవాడు.
   (అ) మహిషాసురుడు (ఆ) తారకాసురుడు

**శబ్ద కాలుష్యం కాని రీతిలో పండుగలు, ఉత్సవాలు జరుపుకుందాం**

## III. భాషావగాహన

**అ. వచనము మార్చి రాయండి.**

1. రాజు = ________
2. వాయిద్యాలు = ________
3. రాక్షసుడు = ________
4. పండుగ = ________

**ఆ. కింద వాక్యాలను కుండలీకరణంలో ఇవ్వబడిన సరైన విభక్తులతో పూరించి రాయండి.**

(ని, గురించి, తో, ను, లో)


1. ఈ రాత్రి ______ దాండియా ఆడటం అయిపోతుంది.
2. దసరా పండుగ ______ చెప్తారా?
3. ఈ పండుగ శరదృతువు ______ జరుపుకుంటారు.
4. వారు దేవి ______ సృష్టించారు.
5. రకరకాల పూలతో బతుకమ్మ ______ అలంకరిస్తారు.

**ఇ. గీతగీసిన పదాలు కుండలీకరణంలో అడిగిన విధంగా రాయండి.**


1. మీరు పండుగల గురించి చెపుతారు. (భాషాభాగము)
2. దేవీ పూజలు చేస్తారు (వాచకము)
3. పాండవులు విజయం సాధించారు (కాలము)
4. కొన్ని ప్రాంతాల్లో బొమ్మల కొలువులు పెడతారు (వచనము)

## IV. అ. దసరా, సంక్రాంతి పండుగలను ఎలా జరుపుకుంటారో కింది అల్లిక ఆధారంగా 10 వాక్యాలు రాయండి.

**1. దసరా:-**




**2. సంక్రాంతి:**




నేనివి నేర్చుకున్నా.

- వివిధ ప్రాంతాలలో దసరా ఎలా జరుపుకుంటారు.



# 7. సత్యమార్గము

**నేపథ్యం:**
- మీ వద్దనున్న ఏదేని ఒక నాణాన్ని పరిశీలించండి
- దానిపై నున్న జాతీయ చిహ్నం కింద ఏమి రాసి ఉంది?
- దాని అర్థం ఏమిటి?

ఇప్పుడు అదే అర్థాన్ని తెలియచెప్పే కింది గేయకథను చదువుదామా! మరి.



తెలిసి తెలియని చిన్న తనమున
బాలుడొక్కడు తప్పు చేసెను
తప్పు చేసిన వెంటనే తన
తప్పు నాతడు తెలిసికొనియెను

తల్లిదండ్రులు గురులు హితులకు
తెలియకుండగ తప్పుజేయుట
పాపమనియెడు పరమ సత్యము
పాఠమందున నతడు చదివెను

తాను చేసిన తప్పు వెంటనే
తండ్రి దగ్గర చెప్పవలెనని
మనసునందున ఎంచి బాలుడు
కొన్ని రోజులు మథన పడియెను

తండ్రితోడుత చెప్పి తప్పును
తగిన దండన పడయగోరి
అతడిట్టుల పత్రమందున
తుదకు వ్రాసి తండ్రికిచ్చెను:

చెప్పకుండగ మీకు తండ్రీ!
తప్పునొక్కటి మీకు జేసితి
తప్పుజేసిన వెంటనే నా
తప్పు నేనును తెలుసుకొంటిని

అట్టి తప్పుకు ఉచితమైనా
యట్టి దండన నాకు వేయుడు
అనెడి పత్రము తండ్రి కొసగి
వినయమలరగ నిలిచె బాలుడు

పత్రమంతయు చదివి ఆయన
పట్టరానీ సంతసముతో
చేసినట్టే ఒప్పుకొంటివి
వలదు దానికి శిక్ష ఏమియు
ఎల్లవేళల నిజము పలుకుము
అనుచు తనయుని సత్యసంధత
కాదినమునె బీజమేసెను.

చిన్ననాడే సత్యసంధత – చూపి పెద్దల మెప్పు పొందిన
బాలుడే మన జాతిపితయై – పూజలందిన ఘనుడు బాపూ!

**I. వినండి-సంభాషించండి.**

గాంధీజీని 'జాతిపిత' అని ఎందుకన్నారు?

**II. కొత్త పదాలు తెలుసుకుందాం.**

మదనపడియెను = ఆలోచించుకొను;

దండనపడియగోరి = శిక్ష పొందాలని తలచి;

పత్రమందున = ఉత్తరమందున;

బీజము = విత్తనము; ఘనుడు = గొప్పవాడు.

**III. ఇద్దరేసి విద్యార్థులు జతలుగా ఏర్పడి ఒకరి తరువాత ఒకరుగా గేయంలోని రెండేసి పంక్తులను లయబద్ధంగా అంతరాయం కలుగకుండా చదవాలి.**

**IV. వినండి-ఆలోచించండి-రాయండి.**

**కింది ఖాళీలను సరియైన పదాలతో పూరించండి.**

(మీకు, శిక్ష, తెలిసి, నిజము)

1. తన తప్పు నాతడు ________ కొనియెను.
2. తప్పు నొక్కటి ________ చేసితి.
3. వలదు దానికి ________ ఏమియు.

**V. భాషవగాహన**

**అ. వ్యతిరేక పదాలు రాయండి.**

1. చిన్న x ________
2. తప్పు x ________
3. ఉచితము x ________
4. నిజము x ________

**ఆ. కుండలీకరణములో అడిగిన విధంగా వాక్యాన్ని మార్చి రాయండి.**

1. తప్పునాతడు తెలిసికొనెను.
   (వ్యతిరేకార్థక వాక్యము)
2. బాలుడు కొన్ని రోజులు మధనపడెను.
   (వర్తమాన కాలం)
3. నా తప్పు నేనును తెలిసికొంటిని
   (వచనం మార్చి రాయండి)
4. పత్రము వ్రాసి తండ్రి కిచ్చెను. (వాచకము)

**VI. సృజనాత్మకత :-**

**అ. తెలిసి-తెలియక తప్పు చేసిన బాలగాంధీ గురించి ప్రవాహాకృతిలో పూరించండి.**

ఏమని బాధపడెను → ఏమి చేసెను → తండ్రి ఏమనెను

| ఏమని బాధపడెను | ఏమి చేసెను | తండ్రి ఏమనెను |
|---|---|---|
| • ________ | • ________ | • ________ |
| • ________ | • ________ | • ________ |
| • ________ | • ________ | • ________ |

**భాష-గమ్మత్తు**

**గడినుడిని పూరించండి.**

| గడి అక్షరం | ఆధారం |
|---|---|
| స | ........................ గాంధీజీ 'ఆయుధం' |
| త్య | ........................ 'ప్రతి రోజు' .... సమానార్థపదం |
| మే | ........................ 'నేను' .. బహువచనం |
| వ | ........................ అవసరం లేదని చెప్పడం |
| జ | ........................ 'జయం' వ్యతిరేకపదం |
| య | ........................ 'కనికరం' సమానార్థపదం |
| తే | ........................ తెలుగు 'చాయ్' |

**నేనివి నేర్చుకున్నా.**



- ఆత్మవిమర్శ చేసుకోవాలి. • సత్యాన్ని పలకాలి. • తప్పు చేస్తే పశ్చాత్తాప పడాలి.
- చేసిన తప్పులు దిద్దుకోవాలి. • అప్పుడే ఆత్మవిశ్వాసంతో ఆనందంగా ఉండవచ్చు.

# 8. కలం స్నేహం



వంశీకృష్ణ,
ఇంటి నం.: 101,
అహిల్యాబాయి నగర్ వీధి,
చంద్రపూర్,
తేది : ..............

ప్రియమైన సయ్యద్‌కి,

నీ చిరునామా వివరాలు ఆదర్శ విద్యార్థి మాసపత్రికలోని 'కలం స్నేహం' శీర్షికలో చూశాను. మన ఇద్దరి అభిరుచులు ఒకటే. అందువల్ల నీతో కలం స్నేహం చేయాలనిపించింది.

నా పేరు వంశీకృష్ణ. మా ఊరు చంద్రపూర్. మా ఊరి విశేషాలు నీకు తెలియ చేయాలనుకుంటున్నాను. చంద్రపూర్ పాతపేరు చాందా. దీనిని ఒకప్పుడు గోండు రాజులు పరిపాలించారని వారు ఈ పట్టణం చుట్టూ ఎత్తైన గోడలతో, నాలుగు ముఖద్వారాలు నిర్మించారు. అవి అంచలేశ్వరీ, బింబా, జట్పుర, పఠాన్‌పుర ద్వారాలు.

మా ఊరిలోని రామ్‌డా తలాబ్ చాలా అందంగా ఉంటుంది. అక్కడ నౌకావిహారం చేయడం చాలా ఉల్లాసాన్ని కలగచేస్తుంది. మహంకాళీ మందిరం చూడముచ్చటగా ఉంటుంది. అంతేగాక ఇచ్చట సి.టి. పి.సి. కరెంట్ తయారీ కేంద్రం కూడా వుంది. భూగర్భం నుండి బొగ్గు తీసే దృశ్యాలను ఇక్కడ చూడవచ్చును.

చంద్రపూర్‌కి 40 కి.మీ. దూరంలో తాడోబా జాతీయ ఉద్యానవనం ఉంది. ఇచ్చట టేకు, బెహడా, బోర్, కుసుమ్, సల్లై, సీసమ్ మొదలగు చెట్లకు ప్రసిద్ధి.

అంధారీ వన్యమృగ సంరక్షణ కేంద్రంలో పులులు, సంబార్‌లు, జింకలు, అడవి ఎలుగుబంట్లు, చిరుతపులులు, ముళ్ళ పందులు, లంగూర్‌లు మొదలగు జంతువులు కనిపిస్తాయి.

మీ ఊరిలో ఉండే విశేషాలతో ఉత్తరం రాయగోరుతాను. పెద్దలకు నా నమస్కారములు. సెలవుల్లో తప్పకుండా మా ఊరికి రావలసినదిగా కోరిక. నీ జవాబు కొరకు ఎదురు చూస్తుంటాను.

ఇట్లు,
నీ స్నేహితుడు,
వంశీకృష్ణ.

**చిరునామా:–**
సయ్యద్,
ఇంటి నం.: 2
కస్తూరిబా చాల్,
దర్గా వీధి,
నాందేడ్.



**చదవండి – రాయండి :–** మీ ఊరి విశేషాలను వివరిస్తూ మీ కలం స్నేహితుడు/స్నేహితురాలికి ఉత్తరం రాయండి.

# 9. అన్నీ మంచి శకునాలే

**నేపథ్యం:**
- ఎక్కడికైనా ఉత్సాహంగా బయలుదేరి వెళుతుంటే శాస్త్రీయమైన కారణం లేకుండా మూఢనమ్మకాలతో అడ్డుకోవడం మీరెప్పుడైనా చూశారా?
- అప్పుడు మీకేమనిపిస్తుంది. మీ కుటుంబ సభ్యులు ఎలా స్పందిస్తారు? చర్చించండి.

ఇప్పుడు అటువంటి సందర్భంలో కవి హాస్యంగా ఎలా చురకవేశాడో చూద్దామా.



శకునాల నమ్మకము శరభరాజుకి మెండు
శకున మారయకుండ జుట్టైన దువ్వండు
పిల్లి పరుగిడుచున్న, కుక్కమూలుగు విన్న
తెలియరాని భయమ్ము చెలగి గుండెలదాకు. (1)

అతడొకనాడు గ్రామాంతరము పొదలచి
తిథివార నక్షత్ర యమ గండములు కొలిచి
తన కెదరు రమ్మనుచు తరుణి మణిని పిలిచి
ఇలువెడలె ముక్కోటి ఇలవేలుపుల గొలిచి. (2)



ఆయూరి పొలిమేర కవల చింతల ప్రక్క
ఎడమవైపున నుండి కుడివైపుకొక నక్క
అతడు నడిచేదారి కడ్డు పరుగెత్తింది
ముళ్ళ డొంకల దూరి మాయమై పోయింది. (3)

అది యెట్టి శకునమో అతడెరుగక పోయె
జరుగునా? పనియన్న సంశయము
మొదలాయె అడుగు సాగక వాని కాలోచనలు
పుట్టె దీని ఫలమరయంగ తిరుగు దారి బట్టె. (4)



తమ యూరి కరణమ్ము దారిలో కనిపింప
శకున ఫలమడిగేడు సంగతులు వివరించి
"ఎడమవైపున నక్క ఎగిరితే మంచిదా?
లేక కుడివైపుగా దూకితే మంచిదా?" (5)

శరభయ్య వెర్రికా కరణ మించుక నవ్వి
వివరించె నీ రీతి విజ్ఞాన నిధి తవ్వి
"ఎటు నుండి ఎటువైపు కెగిరి దూకిన మేలు
పిక్క పట్టుక నక్క పీక కుండిన చాలు!" (6)

## I. వినండి-సంభాషించండి.

"మూఢనమ్మకాలు పాటించరాదు"- చర్చించండి.

## II. కొత్త పదాలు తెలుసుకుందాం.

### అ. అర్థాలు:-

శకునము = శుభ అశుభ సూచకము;

అరయకుండ = చూడకుండ;

చెలగి = విజృంభించి;

గ్రామాంతరం = వేరే గ్రామం;

తరుణీమణి = స్త్రీ;

పొలిమేరు = రెండు గ్రామాల మధ్య సీమరేఖ;

సంశయము = సందేహం;

మొదలాయె = ప్రారంభమయ్యెను;

అరయంగ = తెలిసికొనుటకు.

### ఆ. భావాలు:-

1. శకునం చూడకుండ అతడు తల కూడా దువ్వడు. ప్రయాణమగునపుడు పిల్లి పరుగెత్తినా, కుక్కమూలుగు విన్నా అతనికి మనసులో విపరీతమైన భయం కలుగుతుంది.
2. అతడు ఒకనాడు వేరే గ్రామం వెళ్ళాలని అనుకొన్నాడు. తిథి, వార, నక్షత్రాలను యమగండంను చూచినాడు. బయలుదేర బోవుచు భార్యను ఎదురుగా రమ్మని పిలిచినాడు. ముక్కోటి దేవతలను ప్రార్థించి ఇంటినుండి బయలు దేరినాడు.
3. ఆ ఊరి పొలిమేర దాటగానే చింత చెట్ల ప్రక్క నుండి ఒక నక్క వచ్చి ఎడమవైపు నుండి కుడివైపునకు పరుగెత్తుకు వెళ్ళెను. తరువాత అది ముళ్ళ డొంకలలో దూరి కనుపించకుండా పోయెను.
4. శరభరాజుకు అది ఎటువంటి శకునమో తెలియలేదు. అతనికి తాను వెళుతున్న పని జరుగుతుందా అను అనుమానం ప్రారంభమయ్యెను. అతనికి ఒక్క అడుగు కూడా ముందుకు సాగలేదు. అతని మనస్సులో అనేక ఆలోచనలు ప్రారంభమయ్యాయి. ఆ శకున ఫలం తెలిసికొనుటకై తిరుగుదారి పట్టి గ్రామంలోకి వచ్చాడు.
5. శరభరాజుకు దారిలో తమ ఊరి కరణం కనిపించెను. సంగతులన్నియు అతనికి వివరించెను. తరువాత నక్క ఎడమవైపు నుండి కుడివైపునకు వెళితే మంచిదా? కుడివైపు నుండి ఎడమవైపుకు వెళితే మంచిదా? అని శకున ఫలం అడిగెను.
6. శరభయ్య మూఢనమ్మకానికి ఆ కరణం నవ్వి తన శాస్త్ర పరిజ్ఞానంతో ఈ విధంగా వివరించెను. నక్కెటునుండి ఎటు దూకినను మంచిదే. నీ పిక్క పట్టుకొని పీక కుండిన చాలు అని పలికెను.

## III. వినండి-ఆలోచించండి-రాయండి.

### అ. ఒక్కొక్క వాక్యంలో సమాధానాలు రాయండి.

1. శరభరాజుకు వేటిపై నమ్మకమెక్కువ?
2. తనకెదురు రమ్మని శరభరాజు ఎవరికి చెప్పెను?
3. శరభరాజున కెదురైన శకునమేమి?
4. కరణంను శరభరాజు ఏమని అడిగెను?
5. ఈ పాఠం నుండి నీవు నేర్చుకొన్న నీతి ఏమి?

### ఆ. మూడు, నాలుగు వాక్యాలలో సమాధానాలు రాయండి.

1. గ్రామంతరం వెళ్ళదలచిన శరభరాజు ఏమి చేసెను?
2. నక్క ఎదురైనపుడు శరభరాజు ఏమి చేసెను?
3. కరణం, శరభయ్య వెర్రిని పోగొట్టిన విధమెట్టిది?

### ఇ. పాఠంలోని 1వ, 2వ పద్యాలు చదివి అడిగిన విధంగా కృత్యాలు చేయండి.

**ఈ. కుండలీకరణంలో ఇచ్చిన పదాలతో ఖాళీలను పూరించండి.**

(డొంకల, నమ్మకము, భయము, పీక కుండిన గ్రామాంతరము)

1. అతడొకనాడు ________ పోదలచి.
2. తెలియరాని ________ చెలగి గుండెలదాకు.
3. ముళ్ళ ______ దూరి మాయమై పోయింది.
4. పిక్క పట్టుక నక్క ________ చాలలు.

**ఉ. వాచకాలు గుర్తించి రాయండి.**

1. శరభరాజు 2. తరుణిమణి

**ఊ. ప్రాసపదాలను ఏరి రాయండి.**

| | | | |
|---|---|---|---|
| పోదలచి | | | |
| ప్రక్క | , | నవ్వి | |
| చాలు | , | మెండు | |

**IV. భాషావగాహన**

**అ. తగిన విరామ చిహ్నాలతో రాయండి.**

1. పిల్లి పరుగిడుచున్న కుక్క మూలుగు విన్న
2. ముళ్ళ డొంకలు దూరి మాయమైపోయింది
3. కుడివైపుగా దూకితే మంచిదా
4. పిక్కపట్టుక నక్క పీక కుండిన చాలు

**ఆ. వ్యతిరేక పదాలు రాయండి.**

1. నమ్మకము x ______
2. రమ్ము x ______
3. ఎడమ x ______
4. మేలు x ______

**ఇ. సర్వనామాలను, క్రియలను గుర్తించండి. పట్టికలో రాయండి.**

| | సర్వనామం | క్రియ |
|---|---|---|
| 1. అతడొకనాడు గ్రామాంతరం పోదలచెను. | | |
| 2. భార్యను తనకు ఎదురు రమ్మనెను. | | |
| 3. అతడు నడిచే దారికడ్డ పరుగెత్తింది. | | |
| 4. అది ఎట్టి శకునమో అతడు ఎరుగకపోయె. | | |
| 5. దీని ఫలమరయంగ తిరుగుదారి బట్టి. | | |

**V. స్వీయస్పందన**

మీరు చదివిన 'శకునఫలం' పాఠం గురించి తెలియచేస్తూ సైన్యంలో పనిచేస్తున్న మీ మామయ్యకు కింది అంశాల ఆధారంగా లేఖ రాయండి.

1. నీ చిరునామ
2. సంబోధన
3. క్షేమ సమాచారాలు
4. లేఖలో అడిగిన విషయం
5. శకునం అంటే ఏమిటి?
6. శరభయ్య ప్రయాణం ఏవిధంగా సాగింది?
7. దారిలో కనబడ్డ కరణాన్ని ఏమడిగాడు?
8. కరణం ఏమని సమాధానమిచ్చాడు?
9. ఆఖరి పేరా
10. ముగింపు
11. మామయ్య చిరునామ

**VI. కింది సందర్భాలలో 'శకునాన్ని' పాటిస్తే ఏమవుతుంది?**

- ఒక డాక్టరు అత్యవసర ఆపరేషన్ చేయాలి. శకునాలు పాటిస్తూ కూర్చుంటే ....................?
- విద్యార్థి సమయానికి పరీక్షా కేంద్రం చేరుకోవాలి శకునాన్ని పాటిస్తూ సమయం దాటిపోతే ............?
- అగ్నిమాపకదళం, సైనికులు, పోలీసులు, శకునాలు పాటిస్తూ జాప్యం చేస్తే ప్రజల గతి ఏమవుతుంది?

# 10. పుస్తక ప్రియుడు

**నేపథ్యం:** ''ఒక మంచి పుస్తకం వందమంది స్నేహితులతో సమానం'' అన్నారు... మాజీ రాష్ట్రపతి కీ.శే. డా॥ అబ్దుల్ కలాంగారు. ఆయన జన్మదినం అయిన అక్టోబరు 15వ తేదీని 'పఠన ప్రేరణా దినోత్సవం' (వాచన్ ప్రేరణా దివస్)గా మనం జరుపుకుంటున్నాం. పుస్తక ప్రాధాన్యతను తెలుసుకొని మంచి మంచి పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలి. ఇప్పుడు సంఘ సంస్కర్త వీరేశలింగం గారికి పుస్తకాల పట్ల గల ఆసక్తిని తెలుసుకుందాం.

తన కొడుకుని టీచర్లందరూ ఉత్తమ విద్యార్థి అని పొగుడుతూంటే ఆనందంతో పొంగిపోయింది ఓ తల్లి.

ఆ తల్లి క్రమశిక్షణ, ఉపాధ్యాయులు చెప్పిన విద్యాబుద్ధులు ఆ అబ్బాయిని మంచి మార్గంలో నడిపాయి. అతను పాఠ్యపుస్తకాలే కాకుండా భారత, భాగవత పురాణాలు చదివేవాడు. తోటి విద్యార్థుల్లో వాటిలోని ఆసక్తికరమైన విశేషాలు చెప్తూ వాళ్ళలో ఆసక్తిని రేకెత్తించేవాడు. అతన్ని చూసి వాళ్ళందరూ తాము కూడా బాగా చదవాలనుకునేవారు.


ఒకసారి ఒక ఇంగ్లీషు దొర వాళ్ళ పాఠశాల చూడ్డానికి వచ్చాడు. అతని మంచి నడవడికని గమనించి ఖరీదైన పుస్తకాన్ని బహూకరించాడు. అప్పట్నించి అటువంటి పెద్దపెద్ద పుస్తకాలన్నీ చదివెయ్యాలని ఎంతో ఉబలాటపడ్డాడు. అతనికి పుస్తకమంటే అంత ప్రేమ.

ఓసారి ఓ పుస్తకాల షాపుకి వెళ్ళి అన్ని పుస్తకాలూ ఆసక్తిగా చూస్తూ ''వసు చరిత్ర'' అనే గ్రంథాన్ని మురిపెంగా తాకాడు. ''ఆ పుస్తకం కావాలా? అది నీకు అర్థమవుతుందా? అసలు నువు చదవగలవా?'' అని అడిగాడు షాపు యజమాని.

''చదవగలను'' అని ధైర్యంగా జవాబిచ్చాడా అబ్బాయి.

''ఆ పుస్తకం ఖరీదు పావలా. ప్రస్తుతం నీ దగ్గర ఎంతుంటే అంతివ్వు ఇక్కడే కూచుని పుస్తకం చదువుకో మిగతా డబ్బులిచ్చాక అది నీ సొంతమవుతుంది అన్నాడతడు.

అర్థాలు:- మార్గం = దారి; నడవడిక = ప్రవర్తన; ఉబలాట పడుట = ఆరాట పడుట; మురిపెంగా = ఇష్టంగా; ఆర్జించి = సంపాదించి; ఖండించు = వ్యతిరేకించు.



సొంతవాక్యాలు:- ● క్రమశిక్షణ ● ఆసక్తి ● బహూకరించు ● పావలా ● ఖరీదు ● రోజంతా

ఆ మాటకు ఎంతో ఆనంద పడిపోయి తన దగ్గరున్న అణా ఇచ్చాడు. ఆరోజంతా అక్కడే కూర్చుని పుస్తకం చదివాడు. పుస్తకం ఖరీదు పూర్తిగా చెల్లించేవరకు అదే పద్ధతి కొనసాగించాడు.

ఎన్నో గ్రంథాలను చదివి విజ్ఞానాన్ని ఆర్జించి, మూఢనమ్మకాలను ఖండించాడు.

తన చదువు అనంతరం కొంత కాలం ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ సంఘసంస్కరణకు ఉపయోగపడే అనేక రచనలు చేశాడు. స్త్రీ విద్యా వ్యాప్తికి నడుంకట్టాడు. 'వివేకవర్ధిని' అనే పత్రికను స్థాపించాడు. స్త్రీలకు జరుగుతున్న అన్యాయాల్ని ఖండించాడు. సమాజంలో స్త్రీకి సమాన స్థానం ఇవ్వాలని పోరాడాడు. బాల్య వివాహాల్ని నిరసించాడు. వితంతు వివాహాలని ప్రోత్సహించాడు. స్వార్థ రహితమైన సేవతో సమాజంలోని మూఢనమ్మకాలను అంతమొందించడానికి నడుం కట్టి చివరి క్షణం వరకు పోరాడాడు.

ఆయనే సంఘ సంస్కర్త, నవ్యాంధ్ర వైతాళికుడు కందుకూరి వీరేశలింగం!

**"అక్షర రూపం దాల్చిన ఒక్క సిరాచుక్క లక్ష మెదళ్ళకు కదలిక"**

**I. వినండి-సంభాషించండి.**

1. మీ ఉపాధ్యాయిని/ఉపాధ్యాయుడు పాఠాన్ని ప్రకాశ పఠనం చేయునపుడు శ్రద్ధగా వినండి. కొత్త పదాలను, ఆలోచనలను, సంకల్పన (కాన్సెప్ట్)లను నోటుపుస్తకంలో నమోదు చేసుకోండి. తరగతిలో చర్చించండి.
2. పుస్తకాలు చదవటం వలన కలిగే లాభం గురించి చర్చించండి.

**II.అ. ఒక్కొక్క వాక్యంలో జవాబులు రాయండి.**

1. వీరేశలింగం తోటి విద్యార్థుల్లో ఏ విధంగా ఆసక్తిని రేకెత్తించేవాడు?
2. ఇంగ్లీషుదొర వీరేశలింగానికి ఏం బహుకరించాడు?
3. వీరేశలింగం చివరి క్షణం వరకు దేనికోసం పోరాడాడు?

**ఆ. మూడు, నాలుగు, వాక్యాల్లో జవాబులు రాయండి.**

1. వీరేశలింగం తోటి విద్యార్థులకు ఏ విధంగా ఆదర్శం?
2. షాపు యజమాని వీరేశలింగంతో ఏమన్నాడు?
3. వీరేశలింగం సంఘ సంస్కర్తగా చేసిన సేవలు రాయండి.

**III. భాషావగాహన**

**అ. కింది ఖాళీలను సరియైన పదాలతో పూరించండి.**

1. ఆ అబ్బాయి [ ] మంచి మార్గంలో నడిపాయి. (ని, గురించి)
2. అతని [ ] పుస్తకమంటే అంత ప్రేమ (యొక్క, కి)
3. స్వార్థరహితమైన సేవ [ ] చివరి క్షణం వరకు పోరాడాడు. (లో, తో)

**ఆ. వాక్యరకాలు రాయండి.**


1. అది నీకు అర్థమవుతుందా? [ ]
2. ఆ పుస్తకం ఖరీదు పావలా. [ ]

**ఇ. వాచకాలు రాయండి.**

1. కొడుకు
2. పుస్తకం
3. ఉపాధ్యాయుడు
4. స్త్రీ

## IV. సృజనాత్మకత:–

1. వీరేశలింగం గారి గురించి అంతర్జాలం సహాయంతో 10 వాక్యాలు రాయండి.




2. పుట సంఖ్య: 28లో ..... "తన చదువు అనంతరం..... వైతాళికుడు కందుకూరి వీరేశలింగం" వరకు గల పరిచ్ఛేదం పఠనం చేసి కింది సూచనల ప్రకారం రాయండి.

**అ. ఖాళీలు పూరించండి**

1. వీరేశలింగం నిరసించినది ________
2. స్థాపించిన పత్రిక ________
3. వీరేశలింగం నడుంకట్టినది ________
4. వీరేశలింగం ప్రోత్సహించినది ________

**ఆ. కృత్యములు పూర్తి చేయండి.**

1. పరిచ్ఛేదం ఆధారంగా రెండు సర్వనామ పదాలు : ________, ________
2. పరిచ్ఛేదం ఆధారంగా రెండు విశేషణ పదాలు : ________, ________

**ఇ. కందుకూరి వీరేశలింగాన్ని ఈ విధంగా కొనియాడవచ్చు.**

**ఈ. కొత్త పదాలు కింద గీతగీయండి. వాటి అర్థాలను ఊహించండి. నిఘంటువులో సరిచూసుకోండి.**

**ఉ. గ్రంథాలయానికి వెళ్ళి మీకు నచ్చిన పుస్తకం చదివి కింది పట్టిక పూరించండి.**

| నీకు నచ్చిన పుస్తకం | రచయిత పేరు | అందులోని పాత్రలు | అందులోని ముఖ్యాంశాలు | నీకు నచ్చిన విషయం | నీతి |
|---|---|---|---|---|---|
| | | | | | |

**నేనివి నేర్చుకున్నా.**

• చక్కని పుస్తకాలు చదివే అలవాటు చాలా ఉపయోగకరం. • జనజాగృతి కలిగి సమాజానికి చేతనైనది చేయాలి.



# 11. పులగం, నెయ్యి

**నేపథ్యం:** నవ్వడమే ఒక భోగం – నవ్వకపోవడమే ఒక రోగం' అన్నారు హాస్యబ్రహ్మ జంధ్యాల. నవ్వడం ఎంతో ఆరోగ్యకరం అన్నది శాస్త్రీయంగా కూడా రుజువైన విషయం. అందుకే ఏ సాహిత్యంలోనైనా హాస్యానికి చాలా ప్రాధాన్యత ఉంది. కింది కథను చదివి కడుపారా నవ్వండి – ఇతరులకు చెప్పి నవ్వించండి.

ఒక వూళ్లో యిద్దరు బార్యాబర్తలుండేటోల్లు. ఆల్లు యెవసాయం జేశేటోల్లు. బర్తకు పులగం అంటే శానా యిష్టం రోజు వెట్టినా తినేటోడు. బార్యకేమొ నెయ్యంటే పానం గమ్మత్తుకి బర్త బార్యని పులగం అని పిల్శేటోడు. "పులగం! తానానికి నీల్లుదోడు, పులగం! అన్న బెట్టు, పులగం పసులకు కుడ్తి దాపు" అనేటోడు. యిగ బార్యేమొ బర్తని. "నెయ్యి" అని పిల్శేది. "నెయ్యా! అన్నం దింటావా? నెయ్యా సద్ది గట్టమంటావా?, నెయ్యా! పాలు విండినవా?" అనేటిది. అట్లనే ఆల్లయెద్దుని! సుట్టం అని, బర్రెని "కట్టె" అని పిల్సుకునేటోల్లు.

యిదిట్లుండంగ ఒగనాడు బర్త బాయికాడ పాలం దున్నుకుంటువున్నడు. పక్కూరినించి ఆల్ల సుట్ట మొకాయన ఆల్లని జూశిపోదామని వొచ్చిండు. అప్పుడు బర్త ఆయనని మంచిశెడ్డలడిగినంక "నేను యింక కూసింతశేపు దున్నినంక వొస్త! యింటి కాడ పులగంవుంది. నువ్వు వొయ్యి బోంచెయ్!" అన్నడు. అది యినంగనే సుట్టం యింటికి వోతే పులగం దినొచ్చన్నమాట అన్కోని సంతోషంగా ఆల్లయింటికి వొయ్యిండు.

సుట్టాన్ని జూశి బార్య చానా సంతోషపడ్డది. "అన్నా! యిప్పుడే దింటావా నెయ్యి వొచ్చిందాక ఆగుతావా! అనడిగింది. దానికి సుట్టం పులగంల నెయ్యేస్కోని తింటె శాన కమ్మ గుంటది గద అన్కోని "యిప్పుడొద్దులే శెల్లె! నెయ్యొచ్చిందాక ఆగుత!" అన్నడు.

జెరశేపయినంక పొలం కాన్నించి బర్త యెద్దుని దోల్కోని వొచ్చాడు "యిద్గో! సుట్టాన్ని దీస్కోని పొయ్యి దొడ్లో గట్టెయ్యిపో అన్నాడు బార్యతోటి.



**సొంతవాక్యాల్లో ఉపయోగించండి:–** ● నెయ్యి ● సంతోషం ● మంచిచెడ్డలు ● కమ్మగా ● వ్యవసాయం.

అందుకామె "సుట్టాన్ని గట్టేస్తా గాని పొద్దట్నుంచి కట్టె గనవడ్తలేదు. యేడుందో దేవులాడకరాపో!" అన్నది.

ఆ మాటలు వొచ్చిన సుట్టం శెవినవడ్డయ్. అసలు సంగతిదెల్వని ఆయన "యిాల్లు నన్ను దొడ్లో గట్టేశి కట్టెతోటి గొట్టాలను కుంటున్నరన్న మాట! గబుక్కన యిాడ్నుంచి బైట వడాల! అన్కోని దొడ్డి తలుపుగుండా ఎనక్కి దిరిగి సూడకుండా లగెత్తాడు, సుట్టపాయన యొందుకు ఎల్లేడో అర్థంగాక మొగుడుపెళ్ళాలు బుఱ్ఱగోకున్నారు.

## I. వినండి–చెప్పండి.

1. ఇంట్లో మీ అమ్మ, నాన్న మిమ్మల్ని ఏమని పిలుస్తారు?
2. సాధారణంగా కుక్కలు, పిల్లులకు ఎలాంటి ముద్దు పేర్లు ఉంటాయి?

## II. పదజాలం పెంపొందించుకుందాం.

**అర్థాలు:**

వూల్లె = ఊళ్ళో; యెవసాయం = వ్యవసాయం;
పానం = ఇష్టం; తానానికి = స్నానానికి;
కుడ్తి = బియ్యం మొదలగు వాటిని కడిగిన నీరు;
సుట్టం = బంధువు; జెరసేపు = కొద్ది సేపటికి;
కమ్మగా = రుచిగా; శెల్లె = చెల్లీ;
పొద్దుగాలట్నించి = ఉదయం నుండి;
దేవులాడుట = వెదకుట;
శెవిల వడ్డయ్ = వినపడ్డాయి; జెల్ది = వెంటనే;
యిాడికెల్లి = ఇచ్చటనుండి;
ఉరికిండు = పరుగెత్తెను.

## III. చదవండి–చెప్పండి–రాయండి

### అ. సరియైన సమాధానానికి వలయం 'o' చుట్టండి.

1. భార్యకు ఇదంటే పానం.
   (అ) నెయ్యి (ఆ) కూర
   (ఇ) పప్పు (ఈ) పాయసం
2. బార్యబర్తలు యెద్దును ఇలా పిలిచేవారు.
   (అ) బంధువు (ఆ) సుట్టం
   (ఇ) మిత్రమా (ఈ) వృషభమా
3. సుట్టం ఇంటికిపోతే దీనిని తినవచ్చని సంతోషపడ్డాడు.
   (అ) అన్నం (ఆ) భోజనం
   (ఇ) పులగం (ఈ) రొట్టె

### ఆ. ఖాళీలు పూరించండి

1. బార్యా బర్తలు బఱ్ఱెని ________ అని పిల్సుకునేటోల్లు.
2. సుట్టాన్ని జూశి బార్య ________ సంతోషవడ్డది.
3. నేను యింక ________ దున్నినంక వొస్త.
4. పొలం కాన్నించి బర్త ________ ని దోల్కోని వచ్చిండు.

### ఇ. పాఠం చదివి కింది వాక్యాలు తప్పు/ఒప్పులుగా గుర్తించి రాయండి.

1. బార్యకేమొ పులగమంటే పానం. ( )
2. ఆల్ల ఎద్దుని సుట్టం అని పిల్సుకొనేటోల్లు. ( )
3. బార్య ఎద్దుని దోల్కోని వొచ్చింది. ( )
4. ఆ మాటలు వొచ్చిన సుట్టం శెవిలవడ్డయ్. ( )
5. నన్ను దోడ్లె గట్టేశి కట్టె తోటి గొట్టాలనుకుంటున్న రన్న మాట. ( )

## IV. భాషావగాహన

### అ. గీతగీసిన పదాలు ఏ భాషాభాగాలో రాయండి.

1. <u>పులగం</u> తానానికి నీల్లుతోడు.
2. సుట్టాన్ని జూశి బార్య మస్తు <u>సంతోషపడ్డది.</u>

**ఆ. వచనాలు మార్చి రాయండి.**

1. బఱ్ఱెలు     2. పొలం
3. చుట్టం     4. కట్టెలు

**ఇ. వాక్యాంగాలను రాయండి.**

1. బర్త పొలందున్నకుంటు వున్నడు.
2. సుట్టం పులగం తినాలనుకున్నాడు.

**V. సృజనాత్మకత:–**

**అ. ప్రవాహకృతిని పూర్తి చేయండి.**

సుట్టం పులగం తినొచ్చని వెళ్ళాడు → [ ] → [ ]

సుట్టం వెనక దర్వాజల కెళ్ళి మర్లి ఉరికిండు ← [ ] ← [ ]

**ఆ. కథలోని పాత్రలకు పెట్టుకున్న పేర్లు రాయండి.**

| బార్య | బర్త | యెద్దు | బఱ్ఱె |
|---|---|---|---|
| ↓ | ↓ | ↓ | ↓ |
| పులగం | | | |

**ఇ. తారుమారైన పదాలను సరిచేసి రాయండి.**

ఉదా: నంపా → పానం    పంతోసం → [ ]    ట్టంసు → [ ]

గంలపు → [ ]    ద్దుఎ → [ ]    జర్వాద → [ ]

**భాష–చమత్కారం:**

**ఒకే పదం వేర్వేరు అర్థాలు:**

చేయి : ఇది నా **చేయి**

చేయి : నీవు ఈ పని **చేయి**

వాడు : **వాడు** ఇంటికి వెళ్ళాడు.

వాడు : నేను గుడ్డ సంచినే **వాడు**తాను

కట్టు : పిల్లవానికి చీమ **కుట్టింది**

కుట్టు : అమ్మ చెల్లి కోసం గౌను **కుట్టింది**

కాలు : వేడిగా ఉంది జాగ్రత్త!

**కాలు** **కాలు** తుంది

బట్టలు శుభ్రంగా **ఉతికారు**

దొంగని పట్టుకొని బాగా **ఉతికారు.**


**నేనివి నేర్చుకున్నా.**



- మనస్ఫూర్తిగా నవ్వడం ఆరోగ్యకరం. • ఇది శాస్త్రీయ సత్యం.
- ఇతరులను కించ పరచని హాస్యం ఉత్తమమైనది.


# 12. సాలెపురుగు - ఈగ

**నేపథ్యం:** పొగడ్తలకి పొంగరాదు తెగడ్తలకి కుంగరాదు దీనిని పాటిస్తే ఏ సమస్యల్లో ఇరుక్కోము, బాధపడము. ఈ మార్గములో నడిచిన ఈగ గురించి చదువుదామా!



"ఈగమ్మ! ఈగమ్మ! ఇంట్లోకి రావమ్మ
మా మేడలో గలవు మంచి చిత్రాలు
చూడవేడుక పుట్టు సొగసైన చోద్యాలు
ఎన్నెన్నో గలవమ్మ ఎగిరిరావమ్మ!" (1)

"ఎగిరి వెళ్ళినవారు దిగిలేరు నీ మేడ
మేడ ఎక్కగ నేల? మెట్టు లెక్కగ నేల?
చూడనక్కరలేదు చోద్యాలు మీ ఇంట
నీవు పిలవడమేల? నేను రానమ్మ" (2)




"నట్టింట ఫలహారం అట్టె పెట్టాను
ఫలహారమును జేసి పడుకోవె ఈగ
పట్టెమంచము పరుపు పరచి ఉంచాను
చుట్టురా దోమతెర కట్టి ఉందమ్మ." (3)

"నీవు పెట్టిన తిండి నేను తినలేనమ్మ
నీ పట్టె మంచాల నిద్ర పోలేనమ్మ
నా మీద నీకింత ప్రేమ గలుగగ నేల
నీవు పిలవడ మేల? నేను రానేల?" (4)

ఇట్లెంత పిలిచినా ఈగమ్మ రాదనుచు
సాలీడు ఈగమ్మ సౌందర్య మెంచి... (5)

**సొంతవాక్యాలు:–** ● మేడ ● ఫలహారం ● పట్టెమంచం ● వర్ణించు



‘‘ఎంత చక్కని కనులు ఎంతెంత చక్కని రెక్కలు
ఎంత చక్కగ నీవు ఎగురు చుండుదువు
ఎంత చక్కని కాళ్ళు! ఎంతెంత చక్కని ఒడలు
ఎంత చక్కని దానవు ఈగమ్మ! నీవు’’ (6)

‘‘మిద్దెపై ఉన్నదొక పెద్దద్దమందులో
ముద్దు లొలికెడు నీదు మొగము కనవమ్మ!’’ (7)



అని యిట్లు సాలీడు తన చక్కదన మెంచి
పొగడి వర్ణించగా పొంగిపోలేదు.
దొంగ మాటల కప్పుడు లొంగిపోలేదు
సాలీడు పట్టుపై వ్రాలనూ లేదు. (8)

తెలివితో ఆ ఈగ ఎగిరి పోయింది
తెలివి పారక సాలీడు నోరెళ్ల బెట్టింది. (9)

## I. వినండి-సంభాషించండి.

1. నువ్వు ఎప్పుడైనా నీ అవసరం కోసం ఎవరినైనా పొగిడావా?
2. పొగడ్తలకు పొంగిపోయి మోసపోయిన వారి కథ నీకు తెలుసా?
3. మీరు పాఠశాలకు వెళ్తున్నారు. ఎవరో కొత్త వ్యక్తి ఒక బాలునికి చాక్లెట్లు ఇస్తానన్నాడు. అప్పుడు ఏం చేస్తే బాగుంటుంది - చర్చించండి.

## II. కొత్త పదాలు తెలుసుకుందాం.

**అర్థాలు:-**

వేడుక = సంతోషం;
సొగసైన చోద్యాలు = అందమైన విచిత్రాలు;
ఎంచి = మెచ్చుకొని; ఒడలు = శరీరం;
నట్టింట = ఇంటిమధ్య; మిద్దె = మేడ;
కనవమ్మ = చూడవమ్మ

**భావాలు:-**

1. ఈగమ్మా! ఈగమ్మా! మా ఇంట్లోకి రావమ్మా. చూడటానికి వినోదం కల్గించే ఎన్నో సొగసైన చిత్రాలు మా మేడలో ఉన్నాయి.
2. మీ మేడలోకి వచ్చినవారు మళ్ళీ దిగి రాలేరు. రావటం ఎందుకు మీ ఇంటిలో చిత్రాలు నేను చూడక్కరలేదు. నీవు ఎందుకు పిలుస్తావు నేను రాను.
3. ఓ ఈగా! నట్టింట్లో నీ కోసం ఫలహారం పెట్టాను. నీ కోసం పట్టె మంచం పరుపు

వేసి ఉంచాను. చుట్టూరా దోమ తెర కట్టి వుంది. ఫలహారం చేసి పడుకో.

4. నీవు పెట్టిన తిండి నేను తినలేను. నీవు వేసిన పట్టె మంచం మీద నిద్రపోలేను. నీకు నా మీద ఇంత ప్రేమ ఎందుకు కలిగిందో? నీవు పిలవడమెందుకు? నేను రాను.

5.6. ఇట్లా పిలిస్తే ఈగ రావట్లేదని సాలీడు తలచింది. అప్పుడు దాని అందాన్ని పొగడటం మొదలుపెట్టింది. ఓ ఈగమ్మా! నీ కండ్లు ఎంత బాగున్నాయి, నీ రెక్కలు ఇంకా ఎంతో బాగున్నాయి. నీవు చక్కగా ఎగురుతావు. నీ కాళ్ళు ఎంత బాగుంటాయో? నీ శరీరం ఎంత బాగుందో నువ్వు ఎంతో అందమైన దానవు.

7. ఓ ఈగమ్మా! మేడలో ఒక పెద్ద అద్దము ఉన్నది. అందులో ముద్దులొలికే నీ ముఖం చూచుకో! ఈ విధంగా సాలీడు ఎంతో పొగిడింది. సాలీడు దొంగ మాటలకు ఈగ పొంగిపోలేదు. సాలీడు గూడుపై వ్రాలలేదు.

8.9. ఈగ తెలివిగా అక్కడ నుంచి ఎగిరిపోయింది. తన తెలివి పని చేయలేదని సాలీడు అవాక్కయిపోయింది.

## III. వినండి-ఆలోచించండి-రాయండి.

### అ. సరియైన పదాన్ని ఎన్నుకొని రాయండి.

1. మిద్దెపై ఉన్నది ————
   (అ) పెద్ద అద్దం (ఆ) పెద్ద పరుపు
   (ఇ) పెద్ద మంచం (ఈ) పెద్ద దోమతెర
2. నట్టింట పెట్టినది ————
   (అ) భోజనం (ఆ) ఫలహారం
   (ఇ) పానీయం (ఈ) పులిహోర
3. సాలీడు పొగడ్తలకు ఈగ ————
   (అ) పొంగిపోయింది (ఆ) పొంగిపోలేదు
   (ఇ) గూడుపై వాలింది (ఈ) గూడుపైవాలలేదు

### ఆ. ఒక్కొక్క వాక్యంలో సమాధానాలు రాయండి.

1. సాలీడు ఈగను ఎందుకు పిలిచింది?
2. సాలీడు ఈగకు ఫలహారం ఎక్కడ పెట్టింది?
3. ఈగ రావట్లేదని సాలీడు ఏం చేసింది?
4. 'ఈగ-సాలీడు' పాఠం నీతి ఏంటి?

### ఇ. మూడు, నాలుగు వాక్యాలలో సమాధానాలు రాయండి.

1. ఈగ సాలీడు ఆహ్వానాన్ని ఏ విధంగా తిరస్కరించింది?
2. సాలీడు ఈగ అందాన్ని ఏ విధంగా వర్ణించింది?
3. తెలివిగా ఈగ సాలీడు నుంచి ఏ విధంగా తప్పించుకుంది?

## IV. భాషావగాహన

### 1. కింది వాక్యాలకు తగిన విరామ చిహ్నాలను పెట్టండి.

1. నీవు పిలవడ మేల నేను రానమ్మ
2. ఎంత చక్కని కాళ్ళు
3. నీ కళ్ళు రెక్కలు ఎంత అందంగా ఉంటాయి
4. నేను రానేల

### 2. విభక్తి ప్రత్యయాలను గుర్తించి, పట్టికలో రాయండి.

| | ప్రత్యయం | విభక్తి |
|---|---|---|
| 1. మా మేడలో గలవు మంచి చిత్రాలు | | |
| 2. ఫలహారమును చేసి పడుకోవె ఈగ | | |
| 3. తెలివితో ఆ ఈగ ఎగిరిపోయింది. | | |

## V. గ్రంథాలయ సమయం:-

1. పంచతంత్రం కథలు, అక్బర్-బీర్బల్ కథలు, తెనాలి రామలింగడు కథలు చదవండి.
2. మీకు నచ్చిన కథను సొంతవాక్యాల్లో రాయండి. మిత్రులకు చెప్పండి.

**భాష-గమ్మత్తు:**

గబగబా చదవండి.

లక్ష భక్ష్యములు
భక్షించు లక్ష్మయ్యకు
ఒక్క భక్ష్యము లక్ష్యమా!




## VI. సృజనాత్మకత

**కథను సంగ్రహంగా ఆకృతిలో చూపించిన విధంగా రాయండి. పాఠంలోని పాత్రలు - వాటి గుణగణాలు**

పాఠం పేరు


| పాత్రలు | - | గుణగుణాలు |
| --- | --- | --- |
| 1. | → | |
| 2. | → | |
| కథ ● ప్రారంభం | | |
| ● కథా వికాసం | → | |
| ● ముగింపు | | |
| ● నీతి | | |

**భాష గమ్మత్తు**

 ఏనుగు నల్లన. ఏనుగు  తెల్లన. ఏనుగు మీద  ఎంతో చక్కని దేవుడు

వానపాట పూరిద్దాం - పాడుదాం

నల్లని ______ మూగెనురా
ఫెళ ఫెళ ______ ఉరిమెనురా
బెక బెక ______ అరిచెనురా
జల జల ______ కురిసెనురా
పైరు పంటలు పండెనురా
అందరి ఆకలి తీరెనురా.



ఏనుగు పాటను రాయండి.



**నేనిది తెలుసుకున్నాను:**

- పొగడ్తలకు పొంగిపోరాదు.



# 13. విలువైనవి

**నేపథ్యం:** పుట్టిన రోజునాడు ఎలాంటి బహుమతులు ఇస్తే బాగుంటుందని నీ అభిప్రాయం?
బహుమతి వెలగొప్పదా? దాని విలువ గొప్పదా చర్చించండి.
కింది పాఠంలో రాణి స్నేహితురాలికి వాళ్ళమ్మ ఏం బహుమతి ఇవ్వమని చెప్పిందో తెలుసుకుందామా?

రాణికి పదేళ్ళు ఒక రోజు "అమ్మా ఈ రోజు నా స్నేహితురాలు రూప పుట్టిన రోజు కదా. ఏం తీసుకెళ్ళను" అంది ఉత్సాహంగా. అందరికంటే ఖరీదైనది తీసుకెళ్ళాలి అని అనుకుంది. అప్పుడే కదా గొప్ప అందరిలో.

అమ్మ ఒక పాకెట్ తెచ్చి ఇచ్చింది. ""ఏమిటమ్మా ఇది" అడిగింది.

"నీతి కథల పుస్తకాలు, బాల సాహిత్యం పుస్తకాలు పిల్లల భవిష్యత్తుకు పునాది వంటివి. మంచి సాహిత్యం చదవడం వలన పిల్లలలో మంచి వ్యక్తిత్వము ఏర్పడుతుంది" అంది.

రాణికి చిరాకు వచ్చింది. "అమ్మా ఇంత చవకైన బహుమతా? నా స్నేహితులు నవ్వుతారు. వాళ్ళు వెండి వస్తువులు, డ్రస్సులు తెస్తున్నారు. మనమేమో ఇలాంటివి ఇస్తే ఎలా" అంది.

"ఇష్టమైతే ఇవి తీసుకెళ్ళు. లేకపోతే లేదు". అంటూ అమ్మ లోపలికి వెళ్ళిపోయింది.

రాణి కాసేపు అలాగే నిలబడిపోయింది. ఏడుపు కూడా వచ్చింది. కానీ ఏం చేస్తుంది? అమ్మ మాట అందంటే అంతే. ఇంక ఎంత చెప్పినా వినదు. అయినా మనముందర విప్పి చూస్తారా ఏమిటి అనుకుని అవే పట్టుకెళ్ళింది. పార్టీ మానటం ఇష్టం లేదు.



**సొంతవాక్యాలు:–** ● భవిష్యత్తు ● బహుమతి ● వారించు ● ఆకర్షణీయం

అందరూ బహుమతులు అందజేస్తున్నారు. అయితే రూప ప్రక్కన నిలబడిన రూప తమ్ముడు ఉత్సాహంగా పాకెట్లు తెరిచి చూస్తున్నాడు. రూప అమ్మ వారిస్తున్నా వినటం లేదు. చాలా వరకు విలువైన బహుమతులు, బొమ్మలు ఉన్నాయి.

రాణి బాధపడుతూనే తన బహుమతి ఇచ్చింది. అవమానం తప్పదనుకుంది.

కానీ చిత్రంగా ఆ పుస్తకాలు రూప, రూప తమ్మునికేకాక అందరికీ నచ్చాయి. రంగురంగుల బొమ్మలతో కథలు ఆకర్షణీయంగా ఉన్నాయి. అప్పుడే పిల్లలు అడిగి ఒకటి, రెండు చదివేశారు కూడ. రూప ఫ్రెండు రాధిక ఒక కథ చదివి "చూశావా అబద్ధాలాడితే ఎన్ని తిప్పలో" అన్నది.

"పెద్దల మాట వినకపోతే ఎంత నష్టపోతామో ఈ కథ చదివితే తెలుస్తుంది." అంటోంది జూలీ మరో స్నేహితురాలు. రాణీకి చాలా సంతోషం వేసింది. రూప అమ్మ కూడ "మంచి బహుమతి తెచ్చావమ్మా" అని మెచ్చుకుంది.

రాణి ఇంటికొచ్చి సంతోషంగా విషయమంతా తల్లికి చెప్పింది. అమ్మ అంది పిల్లలకి బహుమతిగా డబ్బులిస్తే చెడిపోయే అవకాశాలున్నాయి. ఖరీదైన బహుమతులు పిల్లలలో బేధాల్ని చూపుతాయి.

తినేదిస్తే ఎంత ఖరీదైనా తినంగానే మర్చిపోతారు. అందుకే పుస్తకాలు ఇచ్చాను. అవి శాశ్వతమైన బహుమతులు. పిల్లలకి ముఖ్యంగా ఈ రోజుల్లో సాహిత్యం విలువ, పఠనాసక్తి పోయింది. అయితే పిల్లల మానసిక ఎదుగుదలకి మంచి పుస్తకాలు చదవటం తప్పనిసరి. అందుకే అవి బహుమతిగా ఇచ్చాను అంది అమ్మ.

**ఉక్తలేఖనం:–** • ఉత్సాహం • సాహిత్యం • వ్యక్తిత్వం • శాశ్వతం • పుస్తకం • భవిష్యత్తు

## I. వినండి–చెప్పండి

1. మన దేశంలో ప్రజలందరూ ఏయే మహనీయుల పుట్టిన రోజులు జరుపుకుంటారు?
2. నీకు పుస్తకాలంటే ఇష్టమేనా? నీకిష్టమైన పుస్తకాలేంటి?

## II. చదవండి–ఆలోచించండి–రాయండి.

### అ. ఒక్కొక్క వాక్యంలో సమాధానం రాయండి.

1. రాణి ఎవరి పుట్టిన రోజుకు వెళ్ళాలనుకొన్నది?
2. రాణి తల్లి రూపకి ఇవ్వటానికి ఏం బహుమతి తెచ్చింది?
3. రూప తమ్ముడు ఏం చేశాడు?
4. రూప తల్లి రాణిని ఏ విధంగా మెచ్చుకుంది?

### ఆ. మూడు, నాలుగు వాక్యాల్లో సమాధానం రాయండి.

1. రాణి బహుమతి చూడగానే పిల్లలు ఏం చేశారు?
2. పుస్తకాలు చదివిన స్నేహితులు ఏవిధంగా స్పందించారు?
3. రాణి సంతోషంగా చెప్పిన విషయాన్ని విని తల్లి ఏమంది?

## III. భాషావగాహన

### అ. గీతగీసిన పదాలు ఏ భాషాభాగాలో రాయండి.

1. అమ్మా! ఈరోజు నా స్నేహితురాలు <u>రూప</u> పుట్టినరోజు.
2. అమ్మ ఒక ప్యాకెట్ తెచ్చి <u>ఇచ్చింది.</u>
3. <u>మంచి</u> సాహిత్యం చదవటం వలన మంచి వ్యక్తిత్వం ఏర్పడుతుంది.
4. <u>అవి</u> శాశ్వతమైన బహుమతులు.

**ఆ. అడిగిన విధంగా రాయండి.**

1. అమ్మ ఇచ్చిన బహుమతి పాకెట్‌లోనివి

2. మంచి సాహిత్యం చదవడం వలన ఉపయోగాలు.

## IV. సృజనాత్మకత

**అ. అడిగిన విధంగా పూరించండి.**

| | |
|---|---|
| నెహ్రూ పుట్టిన రోజు | బాలల దినోత్సవం |
| సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టిన రోజు | |
| మౌలానా అబుల్ కలాం పుట్టిన రోజు | |
| ఎ.పి.జె. అబ్దుల్ కలాం పుట్టిన రోజు | |

మహారాష్ట్రలో बुके नको, बुक द्या (బుకే నకో, బుక్ ద్యా) అనే నినాదం ప్రచారంలో వుంది. అంటే "పుష్పగుచ్ఛం వద్దు, పుస్తకాన్ని ఇవ్వు". దీనిని విద్యావిభాగంలో చాలా మంది అనుసరిస్తున్నారు. అలాగే చాలామంది పుష్పగుచ్ఛానికి బదులుగా మంచి మొక్కని బహుకరిస్తున్నారు. ● దీనిని గురించి ఒక నినాదాన్ని రాయండి. ● బొమ్మలు గీయండి.

**గ్రంథాలయ సమయం:-**



- అంతర్జాలంలో లభించు తెలుగు పుస్తకాలు చదవండి.
- గ్రంథాలయం, అంతర్జాలాలలో మీరు చదివిన పుస్తకాల జాబితాను తయారు చేయండి.

**మంచి పుస్తకాలు ప్రపంచపు అందాన్ని చూడగలిగేలా చేసే కన్నులు.**

ఇ. పుస్తకం/మొక్కను ఎవరెవరికి బహుకరించవచ్చో ఆకృతిలో రాయండి.

పుస్తకం/మొక్కను బహుకరిస్తాము.

| | | | | |
|---|---|---|---|---|
| | పాఠశాలకు వచ్చిన అతిథికి | | | |

ఈ. పుస్తకాల ప్రయోజనాలను కింది ఆకృతిలో పూరించండి.

పుస్తకాల ప్రయోజనాలు

| | | | |
|---|---|---|---|
| | | | |

– అవగాహన చేసుకుందాం. అనువాదం చేద్దాం.

ప్రక్కనున్న జనజాగృతి సూచనాఫలకాన్ని శ్రద్ధగా చదవండి. అందులో ఏమి వ్రాసి ఉందో తెలుగులో చెప్పండి. రాయండి.

______________________

______________________

______________________

______________________

______________________

______________________

______________________




– కింది పరిచ్ఛేదాన్ని అవగాహనతో చదవండి. దానికి తగిన శీర్షికను పెట్టండి.

జనపదము అనగా పల్లె అని అర్థం. ఈ పల్లె ప్రజలే జానపదులు. వారు పాడుకునే పాటలను జానపద గీతాలని, వారు ప్రదర్శించే కళారూపాలను జానపద కళారూపాలనీ, వారు చేప్పే కథలను జానపద కథలనీ అంటారు.

జానపద కళలను మూడు విభాగాలుగా విభజించారు. అవి.

**1. జానపద సంగీతం, 2. జానపద నృత్యం, 3. జానపద రూపకం (నాటకం).**

హరికథలు, బుర్రకథలు, తోలుబొమ్మలాటలు, పగటివేషాలు మొదలగునవి పేర్కొనదగిన జానపద కళలు.


**నేనివి తెలుసుకున్నాను.**



- ఎక్కువ డబ్బుపెట్టికొన్న వస్తువులే విలువైనవి అని అనుకోరాదు.
- మంచి పుస్తకాలు మొక్కలు వంటి బహుమానాల విలువ, అవి ఇచ్చే ఆనందాన్ని గణించలేము.

### గుర్తు చేసుకుందాం - గళ్ళలో నింపుదాం (ఈ పాఠ్యపుస్తకంలోని పాఠాల పేర్ల ఆధారంగా)

| | | |
|---|---|---|
| దాండియా ఆడే పండుగ → ............ | किचडी – घी → ఉదా: పులగం - నెయ్యి | NATURE యొక్క ధర్మం → ............ |
| PEN FRIENDSHIP → ............ | సమైక్య భారత ఇతిహాసం → ............ | SPIDER - FLY → ............ |
| सत्याचा मार्ग → ............ | బ్యాగులో గజం → ............ | అమూల్యమైనవి → ............ |
| మంచి మాటలు → ............ | అచార్యులకు నమస్కారం → ............ | అన్నీ శుభ సూచకాలే → ............ |
| मूल्यवान → ............ | Books ఇష్టపడేవాడు → ............ | శాస్త్రజ్ఞులైన స్త్రీలు → ............ |



మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె - 411 004.

तेलुगु सरल भारती इ. ७ वी

₹ 27.00